ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 22, నవంబర్ 2024 16 పేజీలు



## తెలంగాణ రాష్ట్ర పోలీసుల ప్రతిష్ట పెంచాలి

- విధి నిర్వహణలో సేవలలో వివక్షత చూపొద్దు
- తెలంగాణ రాష్ట్ర మల్టీ జోన్ ఐజిపి చంద్రశేఖర్‌రెడ్డి

16వ పేజీలో...




# అమాత్యుల మధ్య.. అంతరం

### ఎడమొఖం పెడ మొఖంగా ముగ్గురు మంత్రులు

**మౌనమే మంత్రుల భాష కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆందోళన**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : జిల్లాలో ముగ్గురు మంత్రుల మధ్య అంతరం ఏర్పడింది.... మౌనమే మంత్రుల భాషగా ఎడమొఖం, పెడమొఖంతో పయనిస్తున్నారు. దీంతో జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలు మూడు గ్రూపులుగా విడిపోయి ఎవరి వెంట వారు పయనిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా ఎవరి వర్గాలకు చెందిన వారు పెక్సీలు కట్టే పరిస్థితి నెలకొంది. స్థానిక సంస్థలు సమీపిస్తున్న తరుణంలో ఏర్పడ్డ ఈ విఘాతాన్ని చూసి కాంగ్రెస్ కార్యకర్తల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో పార్టీ నష్టపోయే ప్రమాదం ఉందని సీనియర్లు కూడా ఆందోళన వెలిబుచ్చుచున్నారు.

ఆసెంబ్లీ ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్‌లో ఉప ముఖ్యమంత్రి, ఫైనాన్స్ శాఖ మంత్రిగా మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహ నిర్మాణ పౌర సంబంధాలశాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయం, మార్కెటింగ్, కో ఆపరేటివ్‌శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు మంత్రులుగా బెర్తు లభించింది.

వివరాలు 2 లో..




# అశ్వారావుపేటకు అధునాతన.. హంగులు

- త్వరలో మున్సిపాలిటీ హోదా
- ప్రస్తుత పోలీస్ స్టేషన్ తరలింపు
- ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ పునర్నిర్మాణం
- కొండరెడ్ల సంక్షేమానికి పెద్దపీట
- హార్టికల్చర్ కళాశాల స్థాపనకు ఏర్పాట్లు
- ఎన్‌ఆర్‌ఇజిఎస్‌కి రూ.20కోట్లు

**ప్రభాతవార్తతో ఎంఎల్ఏ జారె**

8 వ పేజీలో...



# అనుమతులు లేని నిర్మాణాలపై.. చర్యలేవీ..?

### నోటీసులతో సరి... ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు

**పాల్వంచలో ఆగని అక్రమ నిర్మాణాలు చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు**

పాల్వంచ - ప్రభాతవార్త:"అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుపుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు... పునాదులు వేసిన నాటి నుంచి బిల్డింగ్ స్లాబ్ పూర్తి అయి ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగైదు అంతస్తుల నిర్మాణాలు చేపట్టేంత వరకు అధికారులకు కనపడటం లేదు... బిల్డింగ్ మొత్తం పూర్తి అయిన తర్వాత వచ్చి అనుమతులు లేని నిర్మానాలు చేపట్టవద్దు... వెంటనే పనులు ఆపమంటే సదరు యజమానులు ఎలా ఆపుతారు.. అయినా నిర్మాణం మొదలు పెట్టి ఎంత కాదనుకున్నా రెండు మూడు నెలలు తర్వాతే భవన నిర్మాణం పూర్తి అవుతుంది... అప్పటి వరకు అధికారులు ఎక్కడికెళ్లారు.. ఇన్ని రోజులు అధికారులు ఎందుకు వెయిట్ చేశారంటూ ప్రజలు అధికారుల తీరును ఎండగడుతున్నారు. నోటీసులు ఇచ్చిన వారు మరల ఆ నిర్మాణ పనులు జరుగుతున్నాయా, ఆగిపోయాయా అని ఎందుకు ఆరా తీయడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై యాక్షన్ తీసుకుంటున్నామని చెప్తున్నారే కానీ ఎక్కడా కూడా సరైన రీతిలో నిర్మాణ పనులను అడ్డుకోవడం లేదంటూ ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు.

2 లో..

# అమాత్యుల మధ్య అంతరం

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం జరిగిన పలు సభలలో మంత్రులు ఈ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ఐక్యంగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. అలాగే పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర నిర్బంధం అక్రమ కేసులతో జైళ్లపాలయ్యారని కార్యకర్తలు తమ భుజ స్కందాలపై పార్టీని నడిపించి గెలిపించారని కష్టపడ్డ కార్యకర్తలకు తమ పాలనలో గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. దీంతో పదేండ్ల పాటు పాలనకు దూరమైన కాంగ్రెస్ కార్యకర్తల్లో అంతులేని ఆనందం వెల్లివిరిసింది. 11 నెలల కాలంలో తమను పట్టించుకోపోగా మంత్రుల మధ్యే సఖ్యత లేదని కార్యకర్తలు ఆవేదన వెలిబుచ్చుచున్నారు. ముగ్గురు మంత్రులు కూడా తమ నియోజకవర్గాలకే పరిమితమై సంక్షేమ పథకాలకు, అభివృద్ధి పనులకు నిధులు వెచ్చిస్తూ మిగతా నియోజకవర్గాలకు అరకొరగా కేటాయిస్తూ కాలం వెళ్లిబుచ్చుచున్నారని కార్యకర్తలు ఆవేదన వెలిబుచ్చుచున్నారు. కనీసం జిల్లాలో ఉన్న పది నియోజకవర్గాల్లో కొన్నింటిలో కాంగ్రెస్ గెలువగా భద్రాచలం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందారు. అటు తర్వాత ఆయన కూడా కాంగ్రెస్ శిభిరంలో చేరిపోయారు. సీనియర్ నేతలకు కాదు కదా మంత్రులు కాని మిగతా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలకు సైతం అపాయిమెంట్ దొరకని పరిస్థితి ఏర్పడిందని ప్రజా ప్రతినిధులే వాపోతున్నట్లు కొందరు కార్యకర్తలు పేర్కొంటున్నారు. మంత్రులు ఇటీవల నాలుగు కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించగా వాటిలో భద్రాచలం మినహా మిగతా ప్రాంతాల్లో తమ అనుచరులకే ఇప్పించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఉమ్మడి జిల్లాలో పది మార్కెట్లకు పాలక మండళ్లను నియమించబడలేదు. ప్రధాన దేవాలయాలు భద్రాచలంతో సహా 16 ప్రముఖ దేవాలయాలు ఉండగా వాటికి పాలక మండళ్లలు లేవు. అలాగే వివిధ కార్పొరేషన్లకు డైరెక్టర్ల పదవులను నియమించలేదు. ప్రధానంగా ఖమ్మం జిల్లాలో సుడా చైర్మన్‌తో పాటు పాలక మండలి సభ్యుల నియామకం జరగలేదు.మొత్తం ఉమ్మడి జిల్లాలో చిన్నచితకా కలిపి మూడు వందల పైచీలకు పైగా పదవులు ఖాళీగా ఉన్నాయి. మంత్రులు తమ బెర్తులను దక్కించుకొని బుగ్గకార్లతో, సైరన్ మోతలతో అనుచరగణం బందుగణంతో జిల్లాలో హడాహుడిగా పర్యటనలు నిర్వహిస్తూ తమను పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తుతున్నారు. కేవలం సీతారామ ప్రాజెక్టు కొంత శాతం పని మాత్రమే ఉమ్మడి జిల్లాలో పూర్తి చేశారు. కాని మిగతా వాటి విషయాల్లో పట్టించుకోవడం లేదనే అపవాదును మంత్రులు మూట కట్టుకుంటున్నారు.

ప్రధానంగా మంత్రుల నియోజకవర్గాల్లో ఎన్నికల సందర్భంగా సెకండ్‌గ్రేడ్ నాయకత్వం కష్టపడి పనిచేసి గెలిపించింది. జిల్లాలో మిగతా నియోజకవర్గాల్లో సైతం కార్యకర్తలు పార్టీ గెలుపుకోసం అహోరాత్రులు శ్రమించారు. మంత్రులు ఎన్నికల అనంతరం ఇచ్చిన మాటలను నిలబెట్టుకుపోగా తమను పల్లకిమోసే బోయలుగా ఉపయోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం,పాలేరు,మధిర నియోజకవర్గాల్లో మంత్రుల రక్త సంబంధికులే అధికార పెత్తనాన్ని చెలాయిస్తున్నారని కనీసం తమకు పోలీస్ స్టేషన్లు, ఎమ్మార్వో,ఎండివో ఆఫీసుల్లో కూడా మాట వినే నాధుడు కరువయ్యారని కాంగ్రెస్ నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో అధికారుల బదిలీల్లోనూ అభివృద్ధి పథకాల అమల్లోనూ ఆయా బందువులు ఇచ్చే సిఫారులకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మంత్రులుగా వారు అధికారాన్ని అనుభవిస్తూనే నియోజకవర్గాల్లో తమ బంధు గణానికి సెకండరీ గ్రేడ్ స్థాయి పదవులను కూడా కట్టబెట్టడం పట్ల కార్యకర్తలు ఇందుకేనా ఎన్నికల్లో వాళ్లను గెలిపించిందని ఆవేదన చెందుతున్నారు.

**– మంత్రుల ఎడమొఖం పెడమొఖం –**

ఇది ఇలా ఉండగా జిల్లాలో కొన్నిరోజుల పాటు ముగ్గురు మంత్రుల మధ్య ఐక్యత రాగం వినిపించినప్పటికి క్రమేణా వారి మధ్య ఎడమొఖం పెడమొఖంగా ఎవరికి వారు యమునా తీరులా వ్యవహారిస్తున్నారు. జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా ఉన్నతాధికారులు సైతం ఎటువెళ్లాలో అర్ధం కాక అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఉద్యోగుల్లో కూడా ఎవరి శాఖకు చెందిన మంత్రులనే అనుచరిస్తున్నారు. మంత్రుల పర్యటన సందర్భంలో సైతం ఆయా శాఖల ఉన్నతాధికారులే కనిపించడం విశేషం. మంత్రుల మధ్య ఏర్పడ్డ ఈ అఘాతంతో అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలకే ఇలాంటి పరిస్థితి ఏర్పడటం పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు నిరాశనిస్పృహాల్లో ఉన్నారు.

కొద్ది నెలల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని కలిసికట్టుగా ఉండి నడిపించాల్సిన పరిస్థితి ఉండగా మంత్రుల మధ్యే విభేదాలు పొడచూపడంతో పార్టీకి ఇబ్బందులు తప్పవని కొందరు సీనియర్లు ఆవేదన చెందుతున్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవాలని మాత్రమే తాము కష్టించి పనిచేశామని అనంతరం మంత్రులుగా నియమించబడిన వారు విడిపోయి ముగ్గురు తలోదారిలో ప్రయాణించడంతో ఎవరిని అనుసరిస్తే ఏమవుతుందో అనే అయోమయంలో కార్యకర్తలు ఉన్నారు. అమాత్యులు ఇప్పటికైనా ఐక్యతతో ఉండి నియోజకవర్గాల్లో గ్రూపు రాజకీయాలను వీడనాడి పయనించాలని లేనిచో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయం వెలిబుచ్చుచున్నారు.

# అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలేవి...

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాల పునరుద్ధరణలో భాగంగా కలెక్టర్ కార్యాలయం సైతం పాల్వంచలో ఏర్పాటు చేశారు. పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ పట్టణం దినదినాభివృద్ధి చెందుతోంది. దీనితో భవన నిర్మాణాలు జోరందుకున్నాయి. పాల్వంచ నలుమూలలా విస్తరిస్తున్నాయి. మున్సిపాలిటీ అనుమతులు లేకుండానే పట్టణంలో అక్రమ నిర్మాణాలు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పట్టణంలోని 24 వార్డులలో అనుమతులు లేకుండానే నిర్మాణాల జోరుగా కొనసాగుతోంది. అయినా అధికారులు మాత్రం సమాచారం ఇస్తేనే స్పంధించి నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకొంటున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. యాజ మానులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఆన్లైన్ ద్వారా అనుమతులు తీసుకొనేందుకు గత ప్రభుత్వం మున్సిపాలిటీల్లో టిఎస్ బిపాస్ చట్టాన్ని ప్రవేశపెట్టింది. దీని ద్వారా ఆన్ లైన్ చసుకున్న వారి వివరాలను తెలుసుకొనేందుకు పట్టణ ప్రణాళిక అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారు. ఇలాంటి వేమి పాల్వంచలో కనిపించకుండా కొందరు వ్యక్తులు తమ డిమాండ్ ఇష్టారాజ్యంగా భారీ నిర్మాణాలు చేపడుతున్నారు. అడ్డు చెప్పిన అధికారులను తమ రాజకీయ, అర్ధ పలుకుబడితో దారికి తెచ్చుకొంటున్నారనే విమర్శలు జోరుగా విన్పిస్తున్నాయి.

**– అక్రమ నిర్మాణాలను అరికట్టడానికి కొత్త చట్టంలో పలు నిబంధనలు...**

అక్రమ నిర్మాణాలను అరికట్టడానికి కొత్త చట్ట ంలో పలు నిభంధనలు పెట్టారు. ప్రధానంగా స్థలానికి సంభంధించి అన్ని పత్రాలు సక్రమంగా, ఖచ్చితమైన కొలతలతో ఆన్లైన్లో ధరఖాస్తు చేయాలి. టౌన్ ప్లానింగ్ కొలతల ప్రకారం భవన నిర్మాణానికి అనుమతి రుసుము విధిస్తారు. అనంతరం సం భంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి అనుమతులని ఇస్తారు. అపుడే సదరు యాజమానులు భవన నిర్మాణాలను ప్రారంభించాలి. నిర్మాణాలు పూర్తి అయిన తరువాత అధికారులు పర్యవేక్ష ణలో ఇంటి కొలతలు తప్పుగా ఉన్నట్లుగా రుజువైతే ఆయా కొలతల ప్రకారం సు మారు 20 రెట్లు అదనపు పన్ను జరిమానా విధించాలి. నిభంధనలకు విరుద్ధంగా ఉన్నట్లయితే ఎన్ఫోర్స్ మెంట్ డిపార్టెమెంట్కి కంప్లైంట్ ఇచ్చి వారి సమక్షం లో నిర్మాణాలను కూల్చటానికి వీలుంటది. కానీ పాల్వంచ పట్టణంలో బిపాస్ పుర పాలక చట్టానికి, నిభంధనలకు విరుద్ధంగా అధికారుల, ప్రజా ప్రతినిధుల, నాయ కుల అండదండలతో కాల్వలను, డ్రైనేజీలను, ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మా ణాలు చేపడుతున్నారు. నిభంధనలను తుంగలో తొక్కి భారీ భవంతులు, వ్యాపార సముదాయాలు నిర్మిస్తున్నా కానీ మున్సిపాలిటీ అధికారులకు కనపడటంలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**– అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలేవి...**

పాల్వంచ దమ్మపేట సెంటర్ నుండి శ్రీనివాస కాలనీకి రహదారిలో ఆసుపత్రి పేరుతో నిర్మిస్తున్న ఓ భవనానికి తగిన అనుమతులు లేవంటూ మున్సిపాలిటీ అధికారులు బిల్డింగ్కు నోటీసులు అంటించారు. ఎంత మాత్రం ఖాతర్ చేయకుండా ఒకటవ, రెండవ అంతస్థులను కూడా పూర్తి చేసిన సదరు భవన నిర్మాణ యాజమాని అధికారులను అందరిని మేనేజ్ చేసుకున్నాం... అధికార నాయకులు సైతం మా వెనకా లే ఉన్నారు. దీనితో మా నిర్మాణానికి అడ్డు చెప్పేవారు లేరని బహిరంగంగానే చెప్పటం గమనార్హం. దమ్మపేట సెంటర్లో ఓ భవన నిర్మాణానికి అనుమతులు లేకుండానే పునా దులు తీశారు. గాంధీనగర్‌లో, కేఎస్ఎం రోడ్‌లోని ఓ షాపు, నవభారత్‌లో ఓ హోటల్ యాజమాని కట్టిన భవనం, పట్టణ నడిబొడ్డున గల ఓ వ్యా పార సముదాయా నికి, మున్సిపాలిటీకి అతి సమీపంలో డ్రైనేజీని ఆక్రమించి ఓ వ్యక్తి మెట్లను నిర్మించారు. వీటన్నింటిని చూసీ చూడన ట్లుగా మోనంగా ఉంటున్న మున్సిపాలిటీ అధికారులు తీరుపట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమంగా నిర్మించిన భవన యాజమానుల వద్ద నుండి మామూళ్ళు పుచ్చుకొని పట్టించుకోవటం లేదనే విమ ర్శలు జోరుగా వస్తున్నాయి. ఇవే కాకుండా పాల్వంచలో ఇంకా మరిన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పంధించి అనధికార అక్ర మంగా నిర్మించిన భవనాలను గుర్తించి తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదా యాన్ని కాపాడాలని కోరుచున్నారు.

**– నోటీసులతో సరి ... ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు**

మున్సిపాలిటీలో జరుగుతున్న ఆరు అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చామని అదికారులు చెప్తున్నారే కానీ ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముందే హెచ్చరికలు జారీ చేస్తే ఇంత వరకు అక్రమ నిర్మాణాలు జరిగి ఉండేవి కావు కదా అంటూ ప్రజలు చెప్తున్నారు. అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్లనే అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని చెప్తున్నారు. అదే ఒక పేదవాడు ఇల్లు, లేదా ఏదైనా షెడ్డు కడితే వెంటనే కూల్చివేసే అధికారులు ధనవంతులు కట్టే భవంతులకు ఎలాంటి అనుమతులు లేకపోయినా కానీ ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడున్న కమిషనర్ మంచి వర్కర్ అని తెలిసింది. ఈ కమిషనర్ అయినా సరైన యాక్షన్ తీసుకుంటారా, లేదా ఇంతకుముందు పనిచేసిన కమీషనర్లలాగా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# తోగ్గూడెం క్వారీలపై కొరడా ఝుళిపించిన అధికారులు...

**- లారీలు వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా కందకాలు**

**పాల్వంచ, నవంబర్ 21 – ప్రభాతవార్త:**
జిల్లాలోని పాల్వంచ మండలం తోగ్గూడెం క్వారీలపై జిల్లా అధికారులు కొరడా ఝులిపించారు. ఎట్టకేలకు తోగ్గూడెం క్వారీల నిర్వాహకులకు నోటీసులు అందజేసిన అధికారులు యాక్షన్‌లోకి దిగారు. క్వారీల్లోకి లారీలు వెళ్లకుండా ఉండేందుకు రోడ్డుకు అడ్డంగా కందకాలు తవ్వించారు. నిబంధనలు ఉల్లంఘించి మైనింగ్ చేస్తున్న తీరును గమనించి నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. ఒక్క క్వారీ అనుమతి తీసుకొని మరో తొమ్మిది క్వారీలను అనుమతులు లేకుండా నడుతుపుతున్నారి, ప్రభుత్వ, ఫారెస్టు భూముల్లో విచ్చలవిడిగా తవ్వకాలు చేస్తూ కోట్లు గడిస్తున్నారని, ప్రభుత్వానికి చెల్లించాల్సి న రాయల్టీని ఇకూడా చెల్లించకుండా దాదాపు రూ.300 కోట్లు బకాయి పడ్డారు., ఈ తతంగంపై విచారణ చేసి జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయడంలో చర్యలు తీసుకున్నారు.

# అడ్వీ టెక్నాలజీకు ఎంపికైన 8మంది యస్‌బిఐటి విద్యార్థులు

**ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 21, ప్రభాతవార్త:**



ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అడ్వీ టెక్నాలజీకు తమ కళాశాల నుండి 8 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ జి.కృష్ణ తెలిపారు. గురువారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్‌మెంట్‌కు ముఖ్య అతిధిగా హాజరైన కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇంజనీరింగ్ విద్యార్థులు అన్ని టెక్నాలజీలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డ్రైవర్‌లెస్ వెహికల్స్ రోబోటిక్స్ కూడా ఇలా ఆవిర్భవించినవే అని వారు గుర్తు చేశారు. మేక్ ఇన్ ఇండియా సౌజన్యంతో నిర్వహించే ప్రాజెక్టులకు క్లైయింట్ అయిన అడ్వీ టెక్నాలజీ తమ కళాశాలను సందర్శించటం తమ విద్యార్థులను ఎంపిక చేయటం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి హర్షం వ్యక్తం చేశారు.గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్‌కు జరిగిన ఎంపికలో ప్రతిభ చూపించిన 8 మంది విద్యార్థులకు వార్షిక వేతనంగా 7నుంచి 8లక్షల రూపాయలు అందుతుందని వారు తెలిపారు. విద్యార్థులు అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్ తెలిపారు. వైద్య రోబోటిక్స్, టెలీ కమ్యూనికేషన్ రంగాలలో రానున్న రోజులలో విపరీతమైన టెక్నాలజీ కొరత ఏర్పడుతుందని ఆయా రంగాలలో విద్యార్థులు నైపుణ్యత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సిఈవో డా.మనుసూధన్ బియస్‌చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ లలిత, యస్.కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి.శివప్రసాద్, గుండాల ప్రవీణ్‌కుమార్, డా.జె.రవీంద్రబాబు,డా.యన్.శ్రీనివాసరావు, టిపిఓ యస్.సవిత, కోఆర్డినేటర్ జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

**క్రైమ్ ఖమ్మం నవంబర్ 21 ప్రభాత వార్త**



నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతి లేకుండా రవాణా చేస్తున్న మూడు అనధికార ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్న సంఘటన ఇది ఖానాపురం హవేలీ పోలీసుల కథనం ప్రకారం ప్రభుత్వ రవాణా లేనటువంటి ఇసుక ట్రాక్టర్లను నడుపుతున్న యజమానులు డ్రైవర్లను అదుపులో తీసుకొని ఎఫ్ఐఆర్ నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# సైబర్ పోలీసులు అదుపులో గొల్లపూడి యువకులు

వైరా, నవంబర్21,(ప్రభాతవార్త): వైరా మండలంలోని గొల్లపూడి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులను గురువారం ఉదయం రాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వీరిని హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిసింది. గొల్లపూడి గ్రామానికి చెందిన వ్యక్తులు గ్రామంలోనే ఉంటూ సాఫ్ట్‌వేర్ కంపెనీ వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నామని గ్రామస్థులకు చెప్పుకున్నారు. అయితే గత మూడు నెలల క్రితం వీరి కోసం మహారాష్ట్ర పోలీసులు గొల్లపూడి గ్రామానికి వచ్చినట్లు తెలిసింది. ఆ సమయంలో వీరిలో ఒక యువకుడు ఆచూకీ మహారాష్ట్ర పోలీసులకు లభించలేదు. ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడిని మహారాష్ట్ర పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించి అనంతరం వారు వదిలేశారు. మూడు నెలల క్రితం మహారాష్ట్ర పోలీసులు గొల్లపూడి




వచ్చిన సమయంలో ఒక యువకుడి ఖాతాలో రూ.70లక్షలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిసింది. ఈ నగదుకు సంబంధించి ఇన్‌కామ్ టాక్స్ ఆ యువకుడు చేస్తున్న ఆన్‌లైన్ వ్యాపారానికి సంబంధించిన జీఎస్టీ నెంబర్ గురించి పోలీసులు విచారించారు. ఎలాంటి ఇన్‌కామ్ టాక్స్ చెల్లించకుండా జీఎస్టి లేకుండా ఈ నగదు ఆ యువకుడు ఖాతాలో ఉన్నట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. అసలా యువకుడు ఖాతాల్లోకి అంత నగదు ఎలా వచ్చాయని విషయంపై పోలీసులు కూడా విచారణ నిర్వహిస్తున్నారు. మూడు నెలలు తర్వాత మహారాష్ట్ర పోలీసులు మరోసారి రాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించారు. ఆ యువకులను పూర్తిస్థాయిలో విచారించాలని రాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసులకు మహారాష్ట్ర పోలీసులు సూచించారు. దీంతో గురువారం ఉదయం వైరా పోలీసులు గొల్లపూడి గ్రామానికి వెళ్లి ఆ ఇద్దరి యువకులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అనంతరం వైరా పోలీస్‌స్టేషన్‌లో నుంచి యువకులను రాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసులు హైదరాబాద్ తరలించినట్లు సమాచారం. ముందుగా గొల్లపూడి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ డేటా విక్రయాలను ప్రారంభించి భవిష్యత్తులో తనపై కేసులు అవుతాయని భయపడి ఆ విక్రయాలు నిలిపివేసినట్లు తెలుసునంది. అయితే ఆ యువకుడు వద్ద అక్రమంగా డేటా విక్రయాలు చేసే పని నేర్చుకున్న సుమారు 12 మంది తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని గ్రామాల్లో ప్రచారం జరుగుతుంది.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య




ఎర్రుపాలెం, నవంబర్ 21, (ప్రభాతవార్త): ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఎర్రుపాలెం మండలం పెగళ్లపాడు బ్రిడ్జి సమీపంలో చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకటేష్ తెలిపిన ప్రకారం... ఎన్టీఆర్ జిల్లా పెద్ద ముషిడివాడ గ్రామానికి చెందిన పిల్లా కిషోర్(27) అనే యువకుడు పెగళ్లపాడు బ్రిడ్జి సమీపంలోని వేపచెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఆర్కే పౌండేషన్‌సహకారంతో మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచినట్లు తెలిపారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉచిత యోగా తరగతులు



ఎర్రుపాలెం, నవంబర్ 21, (ప్రభాతవార్త): మండల పరిధిలోని మామునూరులోగల ప్రభుత్వ హోమియో ఆసుపత్రి నందు గురువారం నుంచి యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఇద్దరు యోగా ఇన్‌స్ట్రక్టర్‌ను ఇటీవల నియమించారు. ఈమేరకు ఇనగాలి గ్రామానికి చెందిన టి.కిషోర్‌రెడ్డి, వై.మౌనికలు గురువారం విధుల్లో చేరారు. యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, యోగా శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి జి.భార్గవి సూచించారు. ఈ కార్యక్రమంలో యోగా ఇన్‌స్ట్రక్టర్స్‌తోపాటు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన గోపాల్‌రెడ్డి

కామేపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ చైర్మన్ కోదండరాం, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్లు గురువారం కలిసి రైతుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.అనంతరం ఆదర్శ రైతులను నియమించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వారు కోరారు

## మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు



వైరా, నవంబర్21,(ప్రభాతవార్త): జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో వైరా మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ వైరా ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవరావు చెకుముకి పేపర్ ఓపెన్ చేయడం జరిగింది. ప్రారంభ కార్యక్రమంలో జనవిజ్ఞాన రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రం మాట్లాడుతూ పిల్లల్లో సైంటిఫిక్ భావాలు పెంపొందించాలని అన్నారు. చెకుముకి వైరా మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో గవర్నమెంట్ స్కూల్ విభాగంలో ఫస్ట్ ప్రైజ్ జెడ్పీహెచ్ఎస్ వైరా సెకండ్ ప్రైజ్ జెడ్పీహెచ్ఎస్ రెబ్బావరం రెసిడెన్షియల్ స్కూల్ విభాగంలో ఫస్ట్ ఫేజ్ టిఎస్ఆర్ఎస్ గర్ల్స్ సెకండ్ ప్రైజ్ టిజిటి డబ్ల్యూ ఆర్‌జెసి గర్ల్స్ వైరా ప్రైవేటు స్కూల్ విభాగంలో ఫస్ట్ ప్రైజ్ మధు విద్యాలయం సెకండ్ ప్రైజ్ వాణి విద్యాలయం అందించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన జిల్లా నాయకులు బీరెల్లి రామకృష్ణ, సైన్స్ ఉపాధ్యాయులు యాకూబ్ వెంకట్రావు, కృష్ణారావు, స్త్రమిన్ అనంతలక్ష్మి, రమేష్, వైరా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవరావు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

నేలకొండపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త): ఈ నెల 22వ తేదీ ఉదయం 10గంటలకు నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ నందు వివిధ కేసులలో పట్టుబడిన అశోక్ లెల్యాండ్ కంపెనీకి చెందిన రెండు వాహనాలను వేలం వేయనున్నట్లు నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ కే.జగన్నాధరావు గురువారం తెలిపారు. ఆసక్తి కలవారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలో 50శాతం డిపాజిట్ చేసి వేలం లో పాల్గొనాలని ఆయన చెప్పారు.

## గోపాల్‌రెడ్డిని సన్మానించిన రాష్ట్ర చైర్మన్ కోదండరాం



కామేపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ చైర్మన్ కోదండరాం డైరెక్టర్లతో కలిసి రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిని గురువారం ఘనంగా సన్మానించారు.రాష్ట్ర రాజధానిలోని చైర్మన్ ఆఫీసులో కోదండ రాం,డైరెక్టర్లు గోపాల్‌రెడ్డిని శాలువా కప్పి సన్మానించడం జరిగింది.సమగ్ర వ్యవసాయ రంగ అభివృద్ధికి,రైతులకు ప్రభుత్వ పరంగా మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తద్వారా డైరెక్టర్ పదవికి వన్నె తెచ్చి ఆదర్శంగా నిలవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# నేరాలు-దారుణాలు

## మడుపల్లి గ్రామంలో తండ్రి అంత్యక్రియలు చేసిన కూతురు



మధిర నవంబర్ 20 (ప్రభాతవార్త) అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచిన తండ్రికి అంతిమ వీడ్కోలు పలికారు తగిన కూతుర్లు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెంది నగుండాల ఏడుకొండలు(64) గడిచిన కొంత కాలంగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈయనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వీరికి వివాహాలు జరిపించాడు. కదా తండ్రి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కూతుర్లు పుట్టింటికి వచ్చి బోరున విలపించారు అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు సోదరుడు లేకపోవడంతో ఆ బాధ్యతను పెద్దకూతురు ఏసుమని నిర్వహించింది. తండ్రి పున్నామ పరకాల నుండి ముక్తిని కలిగించేది కొడుకే అన్న భావన నుండి కూతుర్లు కూడా తండ్రి బాధ్యతను నిర్వహించవచ్చు నన్న విషయంలో గడిచిన కొన్నేళ్లుగా కూతుర్లు తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరుగుతూ వస్తోంది. ఇదే ప్రక్రియ ఏడుకొండలు విషయంలో కూడా కూతుర్లు బాధ్యతను భుజాన వేసుకోవడంతో వారి భర్తలు కుటుంబ సభ్యులు అందరూ వారి నిర్ణయాన్ని అభినందించడం కన్నీటి పర్యంతంలోనే కడసారి తండ్రికి అంతిమ సంస్కరణ లు నిర్వహించి కొడుకులే కాదు కూతుర్లు కూడా తల్లిదండ్రుల విషయంలో సమానులే అని చాటారు. ఏసు మని తన తండ్రి ఏడుకొండలకు శాస్త్రోక్తంగా అంత్యక్రియలను తన చెల్లెల్లు వెంకటరమణ, ఉషారాణి,కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించింది.తన తండ్రి అంతిమయాత్రకు ముందు నడుస్తున్న కుమార్తెను చూసిన పలువురు వారి బాధ్యతల నిర్వహణను కొనియాడారు.

ఎమ్మెల్యే సోదరుడికి కాంగ్రెస్ నాయకుల నివాళి కారేపల్లి,నవంబర్ 21 ప్రభాతవార్త వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ సోదరుడు మాలోత్ మాల్యా నాయక్ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాష్,ఇమ్మడి తిరుపతిరావు,మెదరి టోనీ లు మృతిని స్వగ్రామమైన కొత్తగూడెం హేమచంద్రపురంలో భౌతిక కాయానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు సంతాపం వ్యక్తం చేసిన వారిలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,నాయకులు మల్లెల నాగేశ్వరరావు,ఉమా శంకర్,కడియాల సుధాకర్,నాగవేణి,గుగులోత్ భీముడు,ఎండి హనీఫ్, ఎండి యాకుబ్ అలీ,మేదరి రాజా,షఫీ, తొగర శ్రీను, తదితరులు ఉన్నారు.

## క్రీడల్లో రాణించాలి: విశిష్ట ఫౌండేషన్



వైరా, నవంబర్21,(ప్రభాతవార్త): విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటుగా ఆటల్లో కూడా రాణించాలని జివి మాల్ విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం సీత, గుర్రం సుప్రియ అన్నారు. వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయు లు, లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు.ప్రస్తుతం దేశ క్రీడాకారులు వివిధ దేశాలతో పోటీపడే విధంగా ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపును పొందేవిధంగా ప్రభుత్వాలు వివిధ రకాలైన ప్రోత్సాహకాలు క్రీడాకారులకు అందజేస్తున్నాయని, వీటితో పాటుగా రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించిన విద్యార్థిని, విద్యార్థులకు వివిధ కళాశాలలో స్పోర్ట్స్ కోటాలో సీట్లు ఇస్తున్నారని ఉద్యోగాల్లో కూడా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధిస్తున్నారని వారు తెలిపారు. జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు మాట్లాడుతూ ఆటలు ఆడుకోవడం వలన విద్యార్థిని, విద్యార్థులు ఆరోగ్యంగా, ఉత్సాహంగా, ఉల్లాసంగా, ఉత్తేజంగా ఉంటారని చదువులో రాణిస్తారని మానసిక ప్రశాంతత పొందుతారని జీవితంలో ఎదురయ్యే ఎన్నో సమస్యలను తమ మానసిక పరిపక్వతతో పరిష్కరించుకోగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, ఆర్యవైశ్య వైరా మండల ప్రధాన కార్యదర్శి కొల్ల రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్.మాధవరావు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బి.అనితదేవి, వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొని విద్యార్థులచే జివి మాల్ ఆకారంలో నించుకొని జివి మాల్ వారి విశిష్ట ఫౌండేషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




# ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ

**-ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే**

**డా.తెల్లం, ఐటిడిఏ పీవో రాహుల్**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎస్ఆర్వి వాసవి అసోసియేషన్ యుఎస్ఏ, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో కంటి సమస్యలు ఉన్న వారికి గురువారం ఉచితంగా కళ్ళజోళ్ళు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ పీవో బి.రాహుల్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా



అతిథులు మాట్లాడుతూ అంధత్వ నివారణ కొరకు స్వచ్ఛంద సంస్థల సేవలు, పుష్పగిరి కంటి ఆసుపత్రికి సికింద్రాబాద్ వారి సహకారం అభినందనీయమని కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో అన్ని విభాగాల ప్రత్యేక నిపుణులతో వైద్యశిబిరాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. అనంతరం ఆర్డీవో దామోదర్రావు మాట్లాడుతూ .. ఏజన్సీ ప్రజలు కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రోగ్రాం చైర్మన్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ .. కంటి వైద్యశిబిరానికి హాజరైన వారిలో 650 మందికి బ్యాచ్ల వారీగా కంటి ఆపరేషన్లు పుష్పగిరి కంటి ఆసుపత్రికు సికింద్రాబాద్లో చేయడం జరుగుతుందని, నేటి వరకు 200 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించామని తెలిపారు. కంటి చూపు తక్కువ ఉన్న 350 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వై.సూర్యనారాయణ, ఎ.జగదీష్, సి.హెచ్. రామలింగేశ్వరరావు, డా.భాను ప్రసాద్, డా. చైతన్య, బి.వెంకటరెడ్డి, డా. గోళ్ళ భూపతిరావు, పి. సీతారామిరెడ్డి, జి.సంజీవరావు, బోగాల శ్రీనివాసరెడ్డి, డా.వి. కామేశ్వరరావు, కె. వెంకటేశ్వర్లు, మారుతి కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ బాలుర వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ

**-తనిఖీ చేసిన న్యాయమూర్తి శివనాయక్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



పట్టణంలోని సుభాష్నగర్ కాలనీలో గల గిరిజన సంక్షేమ శాఖ పోస్టుమెట్రిక్ డిగ్రీ గిరిజన బాలుర వసతి గృహం –ఏను స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైద్రాబాద్ ఆదేశాల ప్రకారం భద్రాచలం జ్యుడిషియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి.శివనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా త్రాగునీటి సౌకర్యం, రూముల్లో లైట్లు, ఫ్యాన్లు, మెనూ ప్రకారం ఎంతమంది విద్యార్థులు ఉన్నారు ..? ఎంతభోజనం కూరలు, పరిసరాల పరిశుభ్రత మొదలగు అంశాలపై ఆరా తీసారు. ఎలాంటి సమస్యలు ఉన్నా విద్యార్థులు సంబంధిత అధికారులకు తెలియజేసి నెరవేర్చుకునే హక్కు ఉందని సూచించారు. ప్రతి నెల వసతి గృహాలను తనిఖీ చేస్తామని, అస్తవ్యస్తంగా ఉన్న వసతి గృహాల సిబ్బందిపై చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకుంటామని సంబంధిత వార్డెన్లను హెచ్చరించారు. న్యాయమూర్తి వెంట పట్టణ సీఐ సంజీవరావు ఉన్నారు.

## సమిష్టి పోరాటాల ద్వారా వాడబలిజల సమస్యల పరిష్కారం

**-ప్రపంచ మత్స్యకార దినోత్సవం సభలో చింతూరి**

*చర్ల, ప్రభాతవార్త :*



సమిష్టి పోరాటాల ద్వారానే వాడబలిజలు తమ సమస్యలను పరిష్కరించుకోగలు తారని వాడబలిజ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు చింతూరు వెంకట్రావు పిలుపునిచ్చారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సంత మార్కెట్లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా వాడ బలిజల సమస్యల సాధన కోసం భవిష్యత్తు పోరాటాలను సాగిస్తామన్నారు. రాజకీయాలకతీతంగా వాడబలిజలు సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. మండల స్థాయిలో వాడబలిజ సంఘాలు క్షేత్రస్థాయిలో వాడ బలిజల సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వాడబలిజ హక్కుల సాధన కోసం మున్ముందు మరిన్ని ఉద్యమాలు సాగిస్తామన్నారు. మత్స్య శాఖ ద్వారా వాడబలిజలకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు ముందు చింతూరు వెంకట్రావు పతాకావిష్కరణ గావించారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. గొర్ల మధు, కొప్పుల రాంబాబు, ఎర్రావుల ప్రేమ్, పూజారి వెంకటేశ్వర్లు, సంకపావ గణపతి, ఎక్కిల కుమార్ చింతూరు వినోద్ పాల్గొన్నారు.

## మదర్థెరిస్సా కళాశాల విద్యార్థుల ప్రతిభ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలలో పట్టణానికి చెందిన మదర్థెరిస్సా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ప్రతిభ చూపారు. బాసిని యామిని, తుర్రల రాణిలకు ప్రథమ స్థానం, కారం మధువర్షిత తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా వారిని కళాశాల యాజమాన్యం అభినందించి బహుమతులు,సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ టి.ప్రభాకర్, డైరెక్టర్ టి.వెంకటరమణ, ప్రిన్సిపల్ బి.నాగేశ్వరరావు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో మండల స్థాయి చెకుముఖి పోటీలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలో లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో గురువారం మండల స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్టు పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముఖి టాలెంట్ టెస్టు కో.ఆర్డినేటర్ ఏ.జే.ప్రభాకర్ సమక్షంలో ఈ మండల స్థాయి పోటీలు జరిగాయి. మండలంలోని 13 ఉన్నత పాఠశాలలో ఈ నెల 7వ తేదీన నిర్వహించిన పాఠశాల స్థాయి పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి ఈ పోటీలను నిర్వహించారు. ఈ చెకుముఖి పోటీల్లో 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ పర్ణశాల విద్యార్థులు, 2వ బహుమతిని ఏజీహెచ్ఎస్ కే.రేగుబల్లి విద్యార్థులు, మూడవ బహుమతిని బీసీ గురుకులం విద్యార్థులు పొందారు. తెలుగు మీడియం విభాగంలో ఎస్.ఎస్.ఏ.ఎం జడ్పీహెచ్ఎస్ మొదటి బహుమతిని సాధించారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఈనెల 28న జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని కో.ఆర్డినేటర్ ప్రభాకర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు దుమ్ముగూడెం మండల తహసీల్దార్ మామిడి అశోక్కుమార్ సర్టిఫికేట్లను, బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో అన్నదాన కార్యక్రమం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్లోని శ్రీ సాయిబాబా వారి మందిరంలో కార్తీకమాసం మూడవ గురువారం అన్నదానం ఘనంగా నిర్వహించారు. అబ్బీ నేని రామచంద్రారావు, అనసూయ, పొట్టూరి వెంకటేశ్వర ప్రసాద్ల జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు ప్రతి సంవత్సరం జరిపే విధంగా గత 34 సంవత్సరాల నుండి కార్తీకమాసం మూడవ గురువారం అన్నదానం జరిపారు. సుమారు 2500ల మంది భక్తులు బాబా వారి అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు ఉపాధ్యక్షుడు కొమ్మనాపల్లి ఆదినారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి చారుగుళ్ల సుబ్రహ్మణ్యం, కోశాధికారి కుంచాల రమేష్, సభ్యులు అబ్బినేని శ్రీనివాసరావు, గొర్ల వెంకటేశ్వరరావు, కొమ్మనాపల్లి వెంకటరమణ, మందరపు నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి -పీవోడబ్ల్యూ

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథ కార్యాలయంలో గురువారం పిఒడబ్ల్యూ, పివైఎల్ సంఘాల వాల్పోస్టర్ను ఆ సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కెచ్చల కల్పన, భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు మునిగేలా మహేశ్వరిలు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం చేయాలని, అందుకు కనీస సౌకర్యాలు కల్పించాలని, ఆస్పత్రిలో పనిచేసే ఆయాలకు, కాంట్రాక్ట్ వర్కర్లకు సకాలంలో జీతాలు అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. పేదవారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు సరిగా లేకపోవడం వల్ల పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలోని పేదలు ప్రభుత్వ ఆసుపత్రి పై ఆధారపడి ఉంటారని వీరికి వైద్యం సకాలంలో అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్, మందులు సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వ హాస్పటల్ను ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీ తో వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రైవేట్ ఆసుపత్రులలో అధిక ఫీజులు వసూలు చేస్తూ ఏజెన్సీ లో ఉన్న ప్రజలను ఆర్థిక ఇబ్బందులు పెడుతున్న ప్రైవేట్ హాస్పటల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ మెడికల్ మాఫీ అని అరికట్టాలని అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి సాయన్న, కుమారి, ఎస్.కె మైమదా, కృష్ణవేణి, షకీరా ,శాంత, పిరుదోజి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



బీసీ బాలికల వసతి గృహం నందు వెనుకబడిన తరగతుల వసతి గృహ విద్యార్థిలకు ట్రాఫిక్ నిబంధనలపై గురువారం పట్టణ ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు ప్రసాద్ మాట్లాడుతూ ... హెల్మెంట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చనని, దాని వలన మన ప్రాణాలు సురక్షితంగా క్షేమంగా ఉంటారని, మనకోసం ఇంట్లో కుటుంబం ఎదురుచూస్తూ ఉంటుందని, మీరు అర్థం చేసుకొని ఇతరులకు కూడా మీ కుటుంబ సభ్యులకు కూడా దీనిమీద అవగాహన కల్పించాలని సూచించారు. వాహనాలు అతివేగంగా నడపరాదని మరి ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, తల్లిదండ్రులు కూడా అర్థం చేసుకోవాలని, దీనివలన ప్రాణాపాయస్థితి ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, రమేష్, వసతి గృహ సంక్షేమ అధికారులు నరసింహారావు, అపర్ణ, అరుణ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..

## - జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్, యస్. కె. సైదులు





కొత్తగూడెం ఎడ్యుకేషన్, ప్రభాతవార్త: కొత్తగూడెం పట్టణంలోని భవిత కేంద్రాన్ని జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు గురువారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతివారం జిల్లాలోని అన్ని మండలాలలో నిర్వహించబడుతున్న ఫిజియోథెరపీ శిభిరాన్ని, శారీరక వైకల్యంతో పాటు ఇతర వైకల్యాలు కలిగిన పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫిజియోథెరపిస్టులు అందిస్తున్న మెరుగైన సేవలను ఉచితంగా పొంది, తద్వారా దివ్యాంగ పిల్లలు సత్ఫలితాలను సాధిస్తున్నారని అన్నారు. శిభిరం లో హాజరైన పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి, పిల్లల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని 23 మండలాలలో నిర్వహిస్తున్న 30 భవిత కేంద్రాలలో పని చేస్తున్న 36 మంది సమ్మిళిత విద్యా రిసోర్స్ పర్సన్ లు, 21 రకాల వైకల్యాలు కలిగిన పిల్లలందరికీ తగిన శిక్షణను ఇస్తున్నారని, దివ్యాంగ పిల్లలలో వారి సామర్థ్యాలను పెంచేందుకు భవిత కేంద్రాలు ఎంతగానో తోడ్పడుతున్నాయని అన్నారు. భవిత కేంద్రాలలో ఇచ్చే శిక్షణతో మెరుగుపడిన దివ్యాంగ పిల్లలను, తదుపరి సాధారణ పాఠశాలలో చేర్పిస్తారని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, రైటర్ బస్తీలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలని, నాణ్యత కలిగిన ఆహారాన్ని పిల్లలకు అందించే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులకు, ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్, సమ్మిళిత విద్యా ఉపాధ్యాయురాలు దుర్గా మాధవి, సమ్మిళిత విద్యా రిసోర్స్ పర్సన్లు శ్రీరామ్, అరుణ కుమారి, ఫిజియోథెరపిస్ట్ వసీం అహ్మద్ , తల్లిదండ్రులు మరియు దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా బాబు...

### - ఫారెస్ట్ గార్డు నుండి అంచలంచెలుగా... పద్నతులు పొందుతూ.. ఆది నుండే అటవీ సంపదను కాపాడడంలో బాబుకి ప్రత్యేక గుర్తింపు

లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని వైల్డ్ లైఫ్ డివిజన్ ఎఫ్ డి ఓ గా విధులు నిర్వహిస్తున్న బీ. బాబు కీ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ప్రమోషన్ ఉత్తర్వులు పొందారు. 1988లో డిగ్రీ చదువుతూనే అటవీ శాఖలో ఫారెస్ట్ గార్డు గా ఉద్యోగం సంపాదించారు. ఎరుపాలెం మండలంలోని గట్ల గౌరవరం లో మొదటి ఉద్యోగంలో చేరారు. 1990లో ఇల్లందులోని అటవీ ఉద్యోగుల శిక్షణలయంలో మొదటి ర్యాంకు సాధించి 1993లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా ప్రమోషన్ ని పొందారు. ఇర్లపూడి. గుండెపుడి కూసుమంచి. కల్లూరు. తిరుమల కుంట ప్రాంతాల్లో విధులు నిర్వహించారు. అక్కడే ఫ్లైన్స్ స్క్వాడ్ గా పని కూడా చేశారు. 1996లో ఎఫ్ఎస్‌వో గా ట్రైనింగ్ లో సైతం అవార్డులతోపాటు ప్రశంసలను పొందారు. 2006లో డిప్యూటీ ఆర్‌వో గా పదునుతుని పొందారు. కొత్తగూడెం డివిజన్లోని చాతకొండ సెక్షన్ లో విధులు నిర్వహించారు సి ఎస్ ఆర్ సెంట్రల్ పార్క్ నిలబెట్టేందుకు బాబు ప్రత్యేక కృషి చేశారు. అనంతరం 2011లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా ప్రమోషన్ ని పొందారు. ఉమ్మడి రాష్ట్రంలో విఆర్ పురం. కూనవరం. వరంగల్ జిల్లాలోని తొర్రూరు ఖమ్మం జిల్లాలోని తల్లాడ రేంజ్ లో పనిచేశారు. 2017లో అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ గా పదునుతి పొందారు గత ఐదు సంవత్సరాలకు పైగా భద్రాచలం డివిజన్లోని పనిచేశారు. అనంతరం 2023 సంవత్సరంలో ఖమ్మం డివిజన్‌కి ఎఫ్‌డీవోగా బదిలీపై వెళ్లారు. 2024లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ డివిజన్ కీ విధులు నిర్వహిస్తున్నారు. ఈనెల 18వ తేదీన బి. బాబు కీ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ గా అటవీ శాఖ ఉన్నంత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఓ గిరిజన కుటుంబంలో పుట్టి తను నమ్ముకున్న ఫారెస్ట్ ఉద్యోగంలోనే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఉన్నత స్థానానికి ఎదిగిన బాబును. ఫారెస్ట్ అధికారులు సిబ్బందితో పాటు. గిరిజన సంఘాలు. రాజకీయ నాయకులు పలువురులు బాబును అభినందించారు



# రైతుకు అండగా సంయుక్త కిసాన్ మోర్చా

### - నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి- ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి- 26న కలెక్టరేట్ల ముట్టడిని విజయవంతం చెయ్యాలి



కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త: కొత్తగూడెంలోని స్థానిక శేషగిరిభవన్‌లో గురువారం నాడు సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల జాయింట్ ప్లాట్ ఫామ్ గా ఏర్పడి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల రైతు నాయకులు మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్ ల వలన కనీస వేతనం ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం హక్కులు వంటి హామీలను రద్దు చేస్తున్నారన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నాయని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుండి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ పలు మల్టీ నేషనల్ కార్పొరేట్లతో వ్యవసాయ పరిశోధనల కోసం అనేక ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రభుత్వ రంగంలో ఎఫ్సీఐ సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్ మార్కెట్ యార్డులను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకివ్వడం సరికాదన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర పాలకులు నాలుగు లేబర్ కోడ్ లాగా మార్చి అమలు చేయటానికి పూనుకుందన్నారు. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానాన్ని తుంగలో తొక్కిందని చెప్పారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెంచి దోపిడీకి హద్దు పద్దు లేకుండా బిజెపి ప్రభుత్వం చేసిందన్నారు. ఈనెల 23న కొత్తగూడెం పట్టణంలో బైకు ర్యాలీ, 26న కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య రైతు సంఘాల నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, అన్నవరపు సత్యనారాయణ, బి ప్రసాద్ యాకూబ్ షా వలి సారంగపాణి రామ్ సింగ్ వీరన్న మల్లికార్జున్, ఊక్లా, రామ్మూర్తి నాయుని రాజు కల్లూరి కిషోర్ దుబ్బాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ ఎన్ఏఎస్ 2024 ను పకడ్బందీగా నిర్వహించాలి




కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 21 - ప్రభాతవార్త: వచ్చేనెల 4వ తేదీన జరిగే పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ ఎన్ఏఎస్ 2024 ను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎస్. మాధవరావు సూచించారు. ఈ పరీక్షకు సంబంధించి క్షేత్ర పరిశీలకులుగా ఎన్నికైన ఛాత్రోపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాన్ని సుజాతనగర్ మండలంలోని మదీనా బీఈడీ కళాశాలలో ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే ఈ సర్వే కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించి సరైన ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని చాత్రోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్ ఛాత్రోపాధ్యాయులకు పరీక్ష నిర్వహించే విధానం, పిల్లలను ఎన్నిక చేసే విధానం, పరీక్షకు ముందు తర్వాత చేపట్టవలసిన కార్యక్రమాలు వివరించారు. క్షేత్ర పరిశీలకులు వారికి కేటాయించిన పాఠశాలకు ఉదయం 9 గంటల లోపే చేరుకొని అవసరమైనటువంటి ఏర్పాట్లు చేసుకుని పరీక్షను సమర్థవంతంగా నిర్వహించి సంబంధిత ప్రశ్నాపత్రాలను పాల్వంచ నవభారత్ పాఠశాలలోని రీజనల్ కస్టడీ సెంటర్కు ఎటువంటి ఆటంకాలు లేకుండా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ షాబుద్దీన్, ఇంచార్జ ప్రిన్సిపల్ మహమూద్ పాషా, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే రాందాస్ సోదరుడు మృతి

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 21 - ప్రభాతవార్త:



వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సోదరుడు కారుకొండ మాజీ సర్పంచ్ బలరాం నాయక్ తండ్రి మాలోత్ వాల్యా (80)బుధవారం రాత్రి అనారోగ్యం తో చనిపోయారు. సోదరుడు మాలోత్ వాల్య మరణం తో ఎమ్మెల్యే తీవ్ర దుఃఖం తో పాడే మోసి నివాళులు అర్పించారు. మాలోత్ వాల్య భౌతిక దేహనికి ప్రముఖులు షాబీర్ పాషా, కొత్వాల శ్రీనివాసరావు, నాగ సితారములు, మండే వీర హనుమంతురావు, బిక్కసాని నాగేశ్వ ర రావు, కొడాలి రత్నాకర్, చావలశ్రీనివాసరావు, ఏనుగుల అర్జున్ రావు, చింతలపూడి రాజశేఖర్, కూచిపూడి జగన్, కొత్తగూడెం, వైరా నియోజకవర్గం నుండి పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, గ్రామస్థులు నివాళులర్పించారు.

## వాల్యానాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న కొత్వాల

కొత్తగూడెం టౌన్, నవంబర్ 21 - ప్రభాతవార్త: వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సోదరుడు, సర్పంచ్ ల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు మాలోత్ బలరాం తండ్రి మాలోత్ వాల్యా నాయక్ అనారోగ్యంతో గురువారం మరణించారు. లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని కోరుకొండ రామవరంలోని ఆయన స్వగృహంలో గురువారం వాల్యా నాయక్ భౌతికకాయానికి డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన అంతక్రియల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్, బలరాంలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జునరావు, చింతలపూడి రాజశేఖర్, మండే హన్మంతరావు, మాలోత్ కోటి నాయక్, వెంకటేఉశ్వర్లు, మడిపెల్లి శ్రీనివాసులు, చిమటా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి లో త్రివేణి విద్యార్థుల ప్రతిభ



*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 21 - ప్రభాతవార్త:*
స్థానిక లక్ష్మీదేవిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పోటీల్లో త్రివేణి విద్యార్థులు మొదటి స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికైనారు. మొదటి స్థానం సాధించిన మనస్వి, 10వ తరగతి, అక్షయ్ 9వ తరగతి మరియు అధీప్, 8వ తరగతి లను త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డా.గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి ఆర్ ఓ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వై వి సురేష్, శ్రీనివాస సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఉపాధ్యాయులు కృష్ణ పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత స్థితికి చేర్చుతుంది...

- ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన
- పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్



*పాల్వంచ క్రైం, నవంబర్ 21 - ప్రభాతవార్త:*
క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత స్థితికి చేర్చుతుందని, ముఖ్యంగా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకున్న వైద్య విద్యార్థులు క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. తోటి విద్యార్థుల ఏకాగ్రతను దెబ్బతీసే, వారి మనోభావాలను కించపరిచే, వారి భవిష్యత్తుపై ప్రభావం చూపే ర్యాగింగ్ మహమ్మారిని కళాశాల ప్రాంగణం నుంచి తరిమివేయాలని పాల్వంచ డి.ఎస్.పి సతీష్ కుమార్ అన్నారు. గురువారం కొత్తగూడెం వైద్య కళాశాలలో ర్యాగింగ్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. డి.ఎస్.పి మాట్లాడుతూ.....ర్యాగింగ్ దుష్ప్రభావాలను ర్యాగింగ్ చేసే విద్యార్థులకు తెలియజేసి వారిలో మార్పు కోసం ప్రయత్నించాలన్నారు. ఎందరో అమాయక విద్యార్థులు ర్యాగింగ్ వల్ల తమ ఆత్మహత్య చేసుకుని వారి తల్లిదండ్రులకు వేదన మిగిల్చారని, అందుకు కారణమైన ర్యాగింగ్ కు వ్యతిరేకంగా ప్రతి విద్యార్థి నడుం బిగించి అంకితభావంతో ర్యాగింగ్ పై అవగాహన ప్రతి ఒక్కరికి కల్పించాలని అన్నారు.పోలీసులు కళాశాలలోని విద్యార్థులలో మార్పు తీసుకురావాలనే సదుద్దేశంతో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ, టౌన్ ఎస్ఐ సుమన్, జిల్లా షీ టీమ్స్ ఎస్సై రమాదేవి, కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ కప్ గెలుచుకున్న విద్యార్థికి అభినందనలు

*పాల్వంచ టౌన్, నవంబర్ 21 - ప్రభాతవార్త:*
పాల్వంచ మార్కెట్ ఏరియాలో ఉన్న స్టార్ చిల్డ్రన్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థి జాకీర్ సులేమాన్ బుధవారం మోహినాబాద్ గ్రౌండ్, హైదరాబాద్ లో నిర్వహించి న క్రికెట్ టోర్నమెంట్ లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ 2024 కప్ ను గెలుచుకున్నట్లు కరస్పాండెంట్ జి భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజేతకు అభినందనలు తెలియజేసినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొనాలని, క్రీడలలో పాల్గొనడం వల్ల మానసిక ఎదుగుదలతో పాటు సోషల్ స్కిల్స్, ఓర్పు, ఏకాగ్రత కాంపిటేటివ్ స్పిరిట్ వంటివి పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి స్వరూప, జి రమాదేవి, కే మహేశ్వరి, ఝాన్సీ, ప్రశాంతి, స్వాతి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఎంపికలు



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 21 - ప్రభాతవార్త:*
ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 , 17 రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఎంపికలు జరిగినవి.స్థానిక ప్రగతి మైదానంలో గురువారం బాలురు, బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయి సెలక్షన్ జిల్లా ఒలంపిక్



అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగేందర్ రెడ్డి, సెక్రటరీ ఆర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. బాక్సింగ్ క్రీడాకారులు నేలకొండపల్లి చర్ల పాల్వంచ భద్రాచలం అశ్వరావుపేట ఇల్లందు మరియు కొత్తగూడెం నుండి పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో కోశాధికారి కాశీ హుస్సేన్, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఆదినారాయణ మరియు బాక్సింగ్ సెక్రటరీ రమేష్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ నరేష్ కుమార్, బాక్సింగ్ కోచ్ తో పాటుగా

## ఫస్ట్‌ఎయిడ్ సెంటర్‌ను తనిఖీ...

- జిల్లా ఔషద తనిఖీ అధికారి సంపత్‌కుమార్



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 21 - ప్రభాతవార్త:*
ఎటువంటి లైసెన్సు లేకుండా అల్లోపతి మందులు నిల్వ ఉంచి, విక్రయిస్తున్న టేకులపల్లి మండలం బోడు గ్రామానికి చెందిన ఒక గ్రామీణ ఆర్ఎంపీ వైద్యుని ప్రథమ చికిత్సా కేంద్రాన్ని జిల్లా ఔషద తనిఖీ అధికారి సంపత్‌కుమార్ తనిఖీ చేశారు. సదరు ఆర్ఎంపీ వద్ద సుమారు రూ. ఇరవై వేల విలువైన 29 రకాల మందులను జప్తు చేయడం జరిగినది. జప్తు చేసిన మందులను కోర్టులో ప్రవేశ పెట్టడం జరిగింది. ఇట్టి జప్తు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఔషద నియంత్రణ సహాయ సంచాలకులు బి. రాజ్యలక్ష్మీ పర్యవేక్షణలో జిల్లా ఔషధ తనిఖీ అధికారి సంపత్ కుమార్ జరిపారు. అనుమతులు లేకుండా మందుల విక్రయం నేరమని, లైసెన్సు లేకుండా ఎటువంటి మందులు విక్రయించరాదని, నిబంధనలు ఉల్లంఘించినచో డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం క్రింద క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో సత్తా చాటిన విద్యార్థులు

*పాల్వంచ టౌన్, నవంబర్ 21 - ప్రభాతవార్త:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో సత్తా చాటి నెంబర్ వన్ స్థానంలో నిలిచిన స్వాతి స్కూల్ విద్యార్థులు. స్థానిక బొల్లోరు గూడెం గవర్నమెంట్ హై స్కూల్ నందు మండల స్థాయిలో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ నందు అద్భుతంగా రాణించి మొదటి బహుమతిని కైవసం చేసుకున్న స్వాతి స్కూల్ విద్యార్థులు కే అభినవ సాయి పదవ తరగతి, కే జో సహస్ర 9వ తరగతి, జే ఆదర్శ్ ఎనిమిదవ తరగతి ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు స్వాతి స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ చౌదరి, ప్రిన్సిపల్ నీలిమ చౌదరి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## జారె సారథ్యంలో మారుతున్న పాఠశాలల రూపురేఖలు



*ములకలపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ సారథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని మండల కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ పేర్కొన్నారు. అన్నపురెడ్డిపల్లిలో గత మూడు రోజులుగా జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో సమీకృత వ్యవసాయం చేద్దాం రైతును రాజును చేద్దాం అనే ప్రాజెక్టుతో ప్రథమ స్థానంలో నిలిచి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా ప్రశంశాపత్రం అందుకున్న మండలంలోని జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇనుకుర్తి ప్రణీత్‌ను గురువారం ఆయన అభినందించారు. అదే విధంగా ఎన్ఎస్‌యు మండల అధ్యక్షులు గుంట్రు సాయి అధ్యాపకులకు, ప్రణీత్‌కు స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ జగన్నాధపురం పాఠశాలకు రాష్ట్ర, జాతీయ స్థాయి ర్యాంకులు తీసుకురావాలని అన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీస్తూ బృహత్కర కార్యక్రమాలు చేపడుతున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగ్యారెంటీలను తక్షణం అమలు చేయాలి: పోతినేని డిమాండ్



*ములకలపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త:*
ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణం అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని మాదారంలో సిపిఎం 9వ మండల మహాసభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం మత విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తూ మతపరమైన దాడులకు పాల్పడుతుందని అన్నారు. దేశంలో ఒకే ఎన్నికతో కేంద్ర ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని దానిని విరమించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లులేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఆర్ఓఎఫ్ఆర్ హక్కుపత్రాలు ఇచ్చిన పోడుభూములకు బోరు, కరెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పోడుభూములకు హద్దులు నిర్ణయించి హక్కుపత్రాలు మంజూరుచేయాలన్నారు. రైతులకు, కూలీలకు రైతుబంధు పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, మచ్చా వెంకటేశ్వర్లు, ఎజె రమేష్, కాసాని ఐలయ్య, ఎలమంచిలి రవికుమార్, ముదిగొండ రాంబాబు, బి చిరంజీవి, పిట్టల అర్జున్, చిరంజీవి, శ్రీనివాసరావు, లక్ష్మినారాయణ, వెంకటరత్నం, రవికుమార్, వెంకటేశ్వర్లు, నిమ్మల మధు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో ఏం అవ్వాలనుకుంటున్నారు..

**విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్....**

**పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ పాఠశాల**

**ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్...**

*చింతకాని నవంబర్21 ప్రభాత వార్త*

చదువు తోనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.. మండల పరిధలోని పందిళ్ళపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ పాఠశాల లో తరగతి గదులు తిరుగుతూ, విద్యా భోదన ప్రకియను పరిశీలించారు. పాఠశాలలో ఆరవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించి, విద్యార్థులతో కలిసి ఇంగ్లీష్ పాఠాన్ని విన్నారు. అనంతరం టీచర్ లా బోర్డుపై ఇంగ్లీష్ పాఠాన్ని, గ్రామర్ ను పిల్లలకు సులువుగా అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు. పుస్తకంలో ఉన్న పాఠ్యాన్ని పిల్లలతో ఉచ్చరిస్తూ చదివించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు, జీవితంలో ఏలాంటి ఉద్యోగం చేయాలి, ఏం అవ్వాలి



అనుకుంటున్నారు, తల్లిదండ్రుల ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్, పిల్లలను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ లాబ్ లో పిల్లలతో కలెక్టర్ నేలపై కూర్చొని డిజిటల్ క్లాస్ ను వీక్షించారు. కంప్యూటర్ యొక్క ప్రయోజనాలు, మారుతున్న టెక్నాలజీ వలన పిల్లలకు మంచి, చెడు గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకోవాలని అన్నారు. లక్ష్యం సాధన దిశగా మన ప్రయాణం చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.



విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ఇచ్చామని, నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ముందుగా జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి కూరగాయలు పండిస్తున్నామని విద్యార్థులు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఆంగ్ల భాషలో సంభాషించే దిశగా వారిని టీచర్ లు ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుత తరుణంలో ఇంగ్లీషు భాష అవసరం గురించి పిల్లలకు కలెక్టర్ వివరించారు.

# ప్రజా సమస్యలపై పోరాడేది సిపిఐ పార్టీనే: ప్రసాద్

*. మధిర నవంబర్ 21 ప్రభాతవార్త*

దేశంలో రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటాలు చేసేది సిపిఐ పార్టీ మాత్రమేనని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. గురువారం మధిర మండల పరిధిలోని మల్లవరం జాలిముడి గ్రామాలలో ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. తెలంగాణ సాయుధరైతాంగ పోరాట యోధులు మందడపు వెంకయ్య, మంగమ్మ దంపతులకు ఆయన చేతుల మీదుగా సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1945వ సంవత్సరంలో ఆంధ్ర మహాసభ సంఘంలో సభ్యుడిగా చేరి ఆనాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడుగా దాదాపు 78 సంవత్సరాల పాటు వాటిలో క్రియాశీలక సభ్యునిగా ఉంటూ పార్టీ చరిత్రకు



స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. వెంకయ్య లాంటి సీనియర్ కామ్రేడ్ కు తన చేతుల మీదుగా సభ్యత్వాన్ని అందించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. వెంకయ్య లాంటి కమిట్మెంట్ ఉన్న కామ్రేడ్స్ జీవితాన్ని ప్రస్తుత యువత అనుచరించాల్సిన అవసరం ఉందన్నారు. 1948 సంవత్సరంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరుగుతున్న సమయంలో మల్లవరం, జాలుముడి గ్రామాలు పోరాట వీరుల కేంద్రాలుగా మారిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బానిసత్వం నుండి విముక్తి చేయటానికి, వెట్టి చాకిరిని తొలగించడానికి ఈ దేశంలో పోరాటం నడిపించిన ఏకైక పార్టీ సిపిఐ అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. యువత సిపిఐ చరిత్ర తెలుసుకొని ఆ పార్టీలో సభ్యులుగా చేరడానికి ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి ,తోట రామాంజనేయులు మందడపురాణి, జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ, మడుపల్లి లక్ష్మణ్ మల్లవరం గ్రామ శాఖ నాయకులు మందడపు నాగకృష్ణ మచ్చ పద్మ మందడపు పుల్లయ్య మందడపు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి తూకంలో ఘరానా మోసం

## అడ్డుకున్న

## రైతులు-పోలీసులకు ఫిర్యాదు

*ఎర్రుపాలెం, నవంబర్ 21, ప్రభాతవార్త:*

ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పత్తి పంటను సాగుచేసిన రైతులకు అధిక వర్షాలు కోలుకోలేని దెబ్బతీశాయి. అలాగే తెగుళ్లతో కొంతమేర పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు. సీసీఐ అధికారులు తేమశాతం పేరుతో పత్తిని కొనుగోలు చేసేందుకు తిరస్కరిస్తుండటంతో కొంతమంది



రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి తీవ్రంగా నష్టపోతున్నారు. రైతుల అవసరాలను



ఆసరా చేసుకున్న కొంతమంది అక్రమ వ్యాపారులు ఇదే అదునుగా భావించి గ్రామాల్లో తిరుగుతూ రైతులను దోచుకుంటున్నారు. ఇదే కోవకు చెందిన సంఘటన ఎర్రుపాలెం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎర్రుపాలెంకు చెందిన మిరియాల అనిల్‌కుమార్ అనే రైతు పత్తిని కొనుగోలు చేసేందుకు తల్లాడ మండలానికి చెందిన ఐదుగురు వ్యక్తులు టీఎస్04యూడీ 8237ఆటోలో గ్రామానికి వచ్చారు. క్వింటాకు రూ.ఆరువేలు ఇస్తామని అనిల్‌కుమార్‌ను నమ్మించారు. దీంతో రైతు తన పత్తిని అమ్ముకొనేందుకు తూకం వేయగా 50కిలోల బస్తాకు 30కిలోలు రావడంతో కంగుతిన్నాడు. మళ్లీ తూకం మిషన్‌పై కాంటా వేశారు.



ఆసమయంలో రిమోట్ ద్వారా ఆపరేట్ చేయడంతో తూకం తక్కువగా వస్తుందని గుర్తించిన రైతు అనిల్‌కుమార్ వెంటనే వారిని అడ్డుకున్నారు. దీంతో ఐదుగురు ఆటోతోసహా పరారయ్యారు. ఈమేరకు రైతు అనిల్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గ్రామాల్లో పత్తి కొనుగోలు చేస్తామని వచ్చే అక్రమ వ్యాపారుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సీఐ మధు సూచించారు. గురువారం విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ గ్రామాల్లోకి వచ్చే అక్రమ వ్యాపారుల పట్ల జాగ్రత్త వహించాల న్నారు. రైతు అనిల్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామన్నారు. ఈ కేసులో ముగ్గురు అక్రమ వ్యాపారులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. మిగిలిన ఇద్దరు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలో పట్టుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఐ వెంకటేష్ పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# సైన్స్ తోనే మనుగడ సాధ్యం"



*బోనకల్. ప్రభాతవార్త ,*

మానవుడు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలంటే సైన్స్ ద్వారానే మనుగడ సాధ్యమని జనవిజ్ఞాన వేదిక జిల్లా సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్ అలవాల నాగేందర్ పేర్కొన్నారు. గురువారం రావినూతల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు ఈ సందర్భంగా నాగేందర్ మాట్లాడుతూ సమాజంలో సైన్స్ ఫలాలు సామాన్యులకు దక్కాలని ఆ దిశగా మనందరం ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఆంగ్ల మరియు తెలుగు మాధ్యమాల్లో పరీక్షలు నిర్వహించడం జరిగింది. మండల వ్యాప్తంగా తొమ్మిది ఉన్నత పాఠశాలల నుంచి 12 గ్రూప్ లతో విద్యార్థులు హాజరయ్యాయి. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ మెంబర్ పిల్లలమర్రి వెంకట అప్పారావు, రావినూతల పాఠశాల ఇన్చార్జీ ప్రధానోపాధ్యాయులు చిట్యాల కోటేశ్వరరావు, చెకుముకి మండల కన్వీనర్ వేముల ప్రమీల, చీకటి వెంకటేశ్వర్లు, ఎండి గౌసుద్దీన్, శ్రీనివాస రావు, సరస్వతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల ఫస్ట్ శ్రీ ఆదర్శ



*చింతకాని నవంబర్ 21 ప్రభాత వార్త..*

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్ష చింతకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న 15 ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులు ఈ ప్రతిభా పరీక్షకు హాజరయ్యారు. ఈ ప్రతిభా పరీక్షలో నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జక్కుల నవనీత్, తొమ్మిదవ తరగతి చదువుతున్న జక్కుల భాను ప్రసాద్, ఎనిమిదో తరగతి చదువుతున్న మందా నిరోషాలు ప్రథమ స్థానం సాధించారు. ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం విభాగంలో చింతకాని హై స్కూల్ విద్యార్థులు ప్రధమస్థానం, తెలుగు మీడియం విభాగంలో పందిళ్ళపల్లి పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. వీరికి చింతకాని ఎంఈఓ వీరపనేని శ్రీనివాసరావు, చింతకాని, లచ్చగూడెం హై స్కూల్ హెచ్ఎంలు బీ.వీ. శర్మ , మహమ్మద్ హుస్సేన్, జన విజ్ఞాన వేదిక మండల బాధ్యులు ప్రవీణ్ , రాజయ్య, సీతారామారావు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటకు అధునాతన హంగులు

**త్వరలో మున్సిపాలిటీ హోదా**

**ప్రస్తుత పోలీస్ స్టేషన్ తరలింపు**

**ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ పునర్నిర్మాణం**

**కొండరెడ్ల సంక్షేమానికి పెద్దపీట**

**హార్టికల్చర్ కళాశాల స్థాపనకు ఏర్పాట్లు**

**ఎన్ఆర్ఇజిఎస్‌కి రూ.20కోట్లు**

**ప్రభాతవార్తతో ఎంఎల్ఎ జారె**





**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

నియోజకవర్గ ప్రధాన స్థానమైన అశ్వారావుపేట పట్టణాన్ని అధునాతన హంగులతో తీర్చిదిద్దుతున్నామని ఎంఎల్ఎ జారె.ఆదినారాయణ పునరుద్ఘటించారు. గురువారం సాయంత్రం గుండుగులపల్లి స్వగృహంలో ఆయన ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. కొద్దిరోజుల్లోనే ఈ పట్టణానికి మున్సిపాలిటీ హోదా వస్తున్నదని, అందువల్ల ప్రస్తుతమున్న పోలీస్‌స్టేషన్ భవనాన్ని జంగారెడ్డిగూడెంలోని ఆశాఖ క్వార్టర్ల ప్రదేశానికి తరలించి, ప్రస్తుత స్థానంలో మున్సిపల్ కార్యాలయంతో పాటుగా వ్యాపార భవన సముదాయాలను నిర్మిస్తున్నామని మరోసారి గుర్తుచేశారు. ఖమ్మం రోడ్‌లో ఎజి కాలేజ్ మొదలుకుని పేరాయగూడెం రోడ్ వరకూ జాతీయ రహదారిమీద వాహనాల రద్దీ ప్రమాదకర స్థాయిలో ఉన్నదన్నారు. ప్రభుత్వ కళాశాల, తహశీల్దార్ కార్యాలయం, బాలికల వసతిగృహం, అలానే కాలనీల్లోనుంచి ప్రధాన రహదారిపైకి అప్రోచ్‌ల కారణంగా ఈ వాహనాల వేగానికి ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని ఆందోళన ప్రజలనుంచి వ్యక్తమవుతున్నదన్నారు. అందువల్ల ఈ మార్గంలో ఉన్న పలు కళాశాలల విద్యార్థినీ విద్యార్థుల రక్షణ కూడా అనివార్యమైనందున ఎజి కాలేజ్-గవర్నమెంట్ కాలేజ్-తహశీల్దార్ కార్యాలయం-ఫైర్‌స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిమీద బారికేడ్లు పెట్టి ట్రాఫిక్ నియంత్రణ చేయాలని ఎంఎల్ఎ ఈ సందర్భంగా అశ్వారావుపేట సిఐని ఆదేశించారు. దొంతికుంట చెరువు సుందరీకరణ కోసం ప్రణాళికలు సిద్ధంచేస్తున్నామని, ముందుగా కోనేరుకి ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద సులభ్‌కాంప్లెక్స్ ఏర్పాటు అత్యవసమని గుర్తించినట్లు వివరించారు.

**కొండరెడ్ల సంక్షేమానికి పెద్దపీట**

కేంద్ర ప్రభుత్వ నిధుల సాయంతో కొండరెడ్ల సంక్షేమానికి పెద్దపీట వేసేందుకు పక్కాప్రణాళిక అమలుకాబోతున్నదన్నారు. అశ్వారావుపేట మండలం రెడ్డిగూడెం, బండారుగుంపు, సుద్దగోతులగూడెం. గోగులపూడి, దమ్మపేట మండలం పూసుగుంట గ్రామాలను ఇందుకు ఎంపిక చేశామన్నారు. నూటికి నూరుశాతం వీటిల్లో సకల మౌలిక సదుపాయాలను సమకూర్చడం జరుగుతుందన్నారు. రహదారులు, పాఠశాల, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, కల్వర్టులు, మంచినీటి సదుపాయాలు, ఇలా ఏదికావాలంటే అది వాళ్ళకి అందిస్తున్నామని తెలిపారు. ఈ సిగ్మెంట్లలో ఇందిరమ్మ ఇళ్ళనుకూడా నూటికి నూరుశాతం సమకూరుస్తున్నామని, ఎప్పుడో 2004లో కట్టిన ఇళ్ళు శిథిలావస్థకు చేరుకున్నట్లయితే వాటిని తొలగించి అదే ప్రదేశంలో కొత్త వాటి నిర్మాణానికి అనుమతిస్తామన్నారు. అదేవిధంగా రూ.20కోట్ల ఈజిఎస్ నిధులతో ఈనెల 26న పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉన్నాయన్నారు. అదేరోజున ప్రతీ మండలంలో ఒక్కో అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తామని, నియోజకవర్గ అభివృద్ధి నిధుల్లో రూ.2.5కోట్లతో తాగునీరు, రూ.2కోట్లతో విద్యాభివృద్ధి ప్రణాళిక అమలుకాబోతున్నదని జారె స్పష్టం చేశారు. ముల్కలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామాన్ని ఇందిరమ్మ ఇళ్ళకోసం పైలెట్ విలేజ్‌గా తీసుకున్నాయని, ప్రజాపాలనలో దరఖాస్తుచేసిన మొత్తం 99మందికీ ఇళ్ళు కట్టిస్తామన్నారు. అలానే దశలవారీగా ఈ కార్యక్రమం నియోజకవర్గమంతా విస్తరిస్తుందని, నాగుపల్లి రెవెన్యూ పరిధిలోని గ ఒడుగులపల్లి, తొట్టిపంపు, మొడివర్రె, నాగుపల్లి పంచాయతీల్లో సోలార్ విద్యుదీకరణ దిశగా అడుగులు పడుతున్నాయని, గ్రామంలో 5600 జనాభా దాటిదే ఇందుకు అర్హత ఉంటుందన్నారు. అశ్వారావుపేట మండలం చెన్నాపురం, చండ్రుగొండలోని మహ్మద్‌నగర్, గ్రామాల్లో నూటిని నూరుశాతం మౌలిక సదుపాయాలను అందించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. నూరుశాతం అంగవైకల్యం ఉన్న 10మందికి (నియోజకవర్గ వ్యాప్తంగా) ఒక్కొక్కరికీ రూ.50వేల చొప్పున వ్యక్తిగత లబ్ధి అందించామన్నారు. అవసరమైన అన్ని గిరిజన గ్రామాల్లో వ్యవసాయబోర్లు, సిసి రహదారులు, కల్వర్టులు నిర్మిస్తామని, అంతే కాకుండా గుబ్బలమంగమ్మ ఆలయ అభివృద్ధికి కూడా సాయం చేస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలకతీతంగా తాను ప్రజలకు సేవచేయాలనుకుంటున్నానని, ఐతే ప్రతీ ఒక్కరూ తనకు సహకరించాలని కోరారు. గత ఎంఎల్ఎ ల హయాంలో మంజూరైన పనులను తాను పూర్తిచేస్తున్నప్పటికీ, ఆ శాంక్షన్ క్రెడిట్ వారిదేనని కొనియాడారు. రాబోయే రోజుల్లో తాను మరింత సమర్ధతతో ప్రజావసరాలు తీర్చడానికి పాటుపడతానని చివరిగా ఆదినారాయణ హామీ ఇచ్చారు.

# విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో విద్యాబోధన చేయాలి

**- నూరుశాతం ఫలితాలకు నిరంతరం కృషిచేయాలి**

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(ఎడ్యుకేషన్) జి.శ్రీనివాస్**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్21 :**

విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో విద్యాబోధన చేయాలని, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని సింగరేణి జీఎం(ఎడ్యుకేషన్) జి.శ్రీనివాస్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సింగరేణి హైస్కూలును సందర్శించి పరిశీలించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా సింగరేణి పాఠశాలలో ఉన్నతప్రమాణాలతో కూడిన విద్యను అందించి ఎప్పుడు అగ్రభాగాన నిలపాలన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఖర్చుకు వెనుకాడకుండా అన్నిరకాల సహాయసహకారాలను అందజేస్తుందన్నారు. ఉపాధ్యాయులు నూరుశాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించేందుకు నిరంతరం కృషిచేయాలన్నారు. అనంతరం జీఎం(ఎడ్యుకేషన్) జి.శ్రీనివాస్‌ను ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(పర్చేస్) శ్రీనివాసమూర్తి, డీజీఎం(క్వాలిటీ) వెంగలరావు, డీజీఎం(ఫైనాన్స్) ఎం.అనురాధ, పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, సీనియర్ సర్వే అధికారి శైలేంద్రకుమార్, సాయిల సురేష్, బాబుల్‌రాజ్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

**- సోలార్ ప్లాంటు పరిశీలన**



సింగరేణి జీఎం(ఎడ్యుకేషన్) జి.శ్రీనివాస్ గురువారం మణుగూరు ఏరియా 30మెగావాట్ల సోలార్ పవర్‌ప్లాంటును సింగరేణి హైస్కూలు విద్యార్థులతో కలిసి సందర్శించి పరిశీలించారు. విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మకతను పెంచుకోవాలన్నారు. వైజ్ఞానికయాత్రలో భాగంగా 9, 10 తరగతుల విద్యార్థులతో సోలార్ పవర్‌ప్లాంటును సందర్శించి పరిశీలించడం జరిగిందన్నారు. విద్యార్థులకు సోలార్‌ప్లాంటు నిర్మాణం యొక్క ఆవశ్యకత, పనితీరును తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలార్ ప్లాంటు ఎగ్జిగ్యూటీవ్ ఇంజనీరు విజయ్‌పాల్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, సైట్ ఇంజనీరు ఫెరోజ్, సింగరేణి ఉపాధ్యాయులు కృష్ణబాబు పాల్గొన్నారు.

# నేడు పత్తి మార్కెట్‌ను సందర్శించనున్న మాజీ మంత్రులు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు పువ్వాడ అజయ్ కుమార్ గంగుల కమలాకర్ తో పాటుగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు, మాజీ శాసనసభ్యులు స్థానిక నేతలతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు ఖమ్మంలోని వ్యవసాయ మార్కెట్లో ఉన్న పత్తి మార్కెట్ ను సందర్శించనున్నారు. పత్తి మార్కెట్లో రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని ఈ అంశంపై స్వయంగా పరిశీలించేందుకు తమ మాజీ మంత్రులు వస్తున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం జరిగిన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ శుక్రవారం తమ మంత్రుల బృందంతో పాటు రైతులు నాయకులంతా ఉదయం 7 గంటలకే ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు చేరుకోవాలని పిలుపునిచ్చారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పత్తికి క్వింటాకు 8500 ధర కల్పించగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 6500కు మించి ధర కల్పించలేకపోతోందని ఆయన ఆరోపించారు. పత్తి రైతుల పక్షాన తమ పార్టీ నాయకులు మాజీ మంత్రులంతా మార్కెట్ను సందర్శించి అక్కడ ఉన్న లోపాలపై గళం ఎత్తుతామని ఆయన పేర్కొన్నారు. దీంతో నేడు పత్తి మార్కెట్ ఉదయం టిఆర్ఎస్ శ్రేణులు నాయకులతో బిజీ బిజీగా మారనుంది. ఈ సందర్భంగా పోలీస్ శాఖ మార్కెట్ వద్ద బందోబస్తు ఏర్పాటు చేయనుంది.

## సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ

రఘునాథపాలెం నవంబర్ 21 (ప్రభాతవార్త

రఘునాథపాలెం మండల కేంద్రంలో మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్ చేతుల మీదుగా పది సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఆరు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది...ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తాతా రఘురాం,గుడిపూడి రామారావు, రెంటాల ప్రసాద్ మందా బుచ్చిబాబు,నంద్య నాయక్,బోడ ఉపేందర్ నాయక్ ,రెంటాల ప్రసాద్,పందుల ఉపేందర్, బాణోత్ కృష్ణ,విజయ్,జక్కుల రామయ్య బాణోత్ తాపూర్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు యలనాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## త్రిపుర బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్న న్యూఇరా విద్యార్థినులు

ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 21, (ప్రభాతవార్త:




ఖమ్మం జిల్లాలోని స్థానిక న్యూఇరా పాఠశాలకు చెందిన నాల్గోవ తరగతి విద్యార్థిని మన్విత రెడ్డి, ఐదవ తరగతి విద్యార్థిని భవిష్య వర్ధినికి త్రిపుర బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. హైదరాబాద్‌లో పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో విజయ మాధవి సేవ సాంస్కృతిక అకాడమి ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా నృత్య మహోత్సవం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 330 మంది నృత్య కళాకారులు పాల్గొనగా న్యూఇరా పాఠశాల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరచడం విశేషం. పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణరావు, డైరెక్టర్ డా.పి.భూమేశ్వరరావు విద్యార్థినులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని అద్భుతమైన శాస్త్రీయ నృత్యాలు భారతదేశంలో ఉద్భవించినవే అని కళలు సంస్కృతిపట్ల మక్కువ గల ప్రతి ఒక్కరు గుర్తింపు పొందుతారన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రథమ స్థానంలో త్రివేణి

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 21, ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్, జోన్3 లో మండల స్థాయిలో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పదో తరగతి చెందిన జోషిత, తొమ్మిదవ తరగతికి చెందిన రిషిత మరియు సరయు లు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కి ఎంపికయ్యారు. రికాబ్ బజార్ స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదికకు చెందిన కార్యకర్తలు విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ లు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో కృష్ణవేణి




త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ సక్రమంగా నిర్వహించాలి



### అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యులు, సిబ్బంది ఆపరేటర్ల రివ్యూ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ

ఖమ్మం నవంబర్ 21, ప్రభాత వార్త:

అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యులు, సిబ్బంది డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అసంక్రమణ వ్యాధులపై రివ్యూ సమావేశం జరిగింది. అర్బన్ లో స్క్రీనింగ్, ఫాలో అప్,అభా జెనరేషన్ లు తక్కువగా నమోదు అవుతున్నాయని, వాటిని పురోగతి సాధించాలని, అలాగే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. మాతా శిశు సంక్షేమం, వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమంలో కోల్డ్ చైన్, మెయింటెన్, ఎం సి పి కార్డ్స్ నింపటం, చేసిన సేవలు అప్డేషన్ లాంటివి సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని చెప్పారు.లక్ష్యాలు సాధించాలని ముఖ్యంగా అభా జనరేషన్ జరుగుటల్లేదని దాని పై వైద్యులు దృష్టి పెట్టాలని జూబీవీ కన్సల్టెంట్ డాక్టర్ సత్యేంద్రనాథ్ తెలిపారు అనంతరం మంచుకొండ శిబిర వైద్యులు సిబ్బంది కి జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ చందునాయక్ రివ్యూ తీసుకొని మాట్లాడుతూ(సెషన్ జరిగే కార్యక్రమంలో )వ్యాధి నిరోధక టీకాలు వేసేటప్పుడు వాక్సిన్ ఎక్స్ పైరీ తేది, కోల్డ్ చైన్, తగిన సూదులు, మరియు రిజిస్టర్లు కలిగి వాటిని సరైన పద్ధతిలో వాడుతున్నారో లేదో వైద్యులు, సూపర్వేజర్లు మానిటరింగ్ చేసి ఎప్పటికప్పుడు యూ విన్ యాప్ నందు అప్ డేట్ చేయించాలని అన్నారు. సూపరవైజర్లకు సబసెంటర్ లను విభజించి వాటి లో జరిగే అన్ని కార్యక్రమాల అమలు భాధ్యతలు అప్పగించారు. అలాగే జిల్లా లో మంచుకొండ శిబిర ఆదర్శంగా ఉండి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిబి(విదిది)డాక్టర్ రామారావు, డెమో సాంబశివరెడ్డి,బీనీవీ సత్యనారాయణ, బీని మురళి సిబ్బంది పాల్గొన్నారు .




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్



## మత్స్యకారులకు ఆసరా పెన్షన్ అందించాలి

### జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కన్నం ప్రసన్న కృష్ణ

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 21 ప్రభాతవార్త

ప్రపంచ మత్స్య దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మత్స్యకారుల సమస్యలపై జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాను కు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్ కి జిల్లా గంగపుత్ర సంఘం తరపున అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని గురువారం రోజు న మత్స్యకారుల సమస్యల గురించి చర్చించుకోవడం వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వచ్చిన వరదలకు ఎంతోమంది మత్స్యకారులు నష్టపోయారని వారికి ప్రభుత్వం అండగా ఉండి ఆదుకోవాలని వారు కోరారు. మత్స్యకారులకు చేనేత కార్మికుల వలె ఆసరా పెన్షన్ అందించాలని, 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కల్పించాలని, లైఫ్ జాకెట్స్ అదేవిధంగా వారికి కావాల్సిన వలలు మరియు బోట్స్ అందించాలని కోరారు. గంగపుత్ర సంఘానికి జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించాలని వారు కోరారు. అదే విధంగా దొంగ కుల సర్టిఫికెట్లు నివారించాలని తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బెస్త సంఘం ప్రధాన కార్యదర్శి దేశబోయిన మంగారావు కోశాధికారి పెద్దపల్లి సుధాకర్ నాయకులు వంగాల వెంకట్ చేతి కృష్ణ చింతల మల్లేశం దేశ బోయిన తిరుపతయ్య మైస శంకర్ దేశ బోయిన సురేష్ బుర్ర తిరుపతమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వాములకు రూ 1.50 లక్షలు విరాళం

రఘునాథపాలెం నవంబర్ 21 ప్రభాతవార్త



రఘునాథపాలెం మండలం జీకే బంజారా గ్రామ అయ్యప్ప స్వామి భక్తులకు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పిన్ని కోటేశ్వరరావు రూ 1.50 లక్షల రూపాయలను గురువారం విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమా, భూక్యాలాలు, అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళంలో పనిచేయడం గర్వకారణం

### సేవాదళ్ వందేళ్ళ ఉత్సవాల్లో నేతలు

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

వందేళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్ సేవాదళ్ళ పనిచేయడం గర్వకారణమని జాతీయ కాంగ్రెస్ సేవాదళ్ళ అధ్యక్షులు ఇతర నాయకులు పేర్కొన్నారు . ఖమ్మం జిల్లా పక్షాన జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ కార్యక్రమంలో పాల్గొని జిల్లాలో సేవాదళ్ కార్యకలాపాలను వివరించారు. రాష్ట్ర అధ్యక్షులు తో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుంచి సేవాదళ్ళ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బుధవారం



గాంధీభవన్లో 100 సంవత్సరాల సేవాదళ్ ఉత్సవాలు ఘనంగా జరిగినాయి దీంట్లో ముఖ్యఅతిథిగా ఆల్ ఇయా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మీద్యల జితేందర్ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి మాజీ పీసీసీ అధ్యక్షులు వి హెచ్ హనుమంతరావు , కేశవరావు , మరియు మధుయాష్కి ,కాల్వ సుజాత , సేవాదళ్ రాష్ట్ర కమిటీ 33 జిల్లాల అధ్యక్షులు ఈ యొక్క ఉత్సవాల్లో పాల్గొనడం జరిగింది సేవాదళ్ 1924లో ఎస్టాబ్లిష్ అయి ఈనాటికీ 2024 సంవత్సరానికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని భారీ ఎత్తున ఉత్సవాలు జరిగినాయి.దీంట్లో భాగంగా ఖమ్మం జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ మరియు మధిర పాలేరు వైరా సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు , వారితోపాటు సేవాదళ్ టీం బడే మియా , మున్నా , జానీ ,బర్రెల బాబురావు , శ్రీనివాస్ రావు ,సైదులు ,రాము ,సత్యం, ఎస్కే జానీ పాషా , మరియు సేవాదళ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.




## పోలీసు కుటుంబాలకు హెల్త్‌క్యాంపు

మణుగూరు, (ప్రభాతవార్త), నవంబర్21 :



మణుగూరు సబ్‌డివిజన్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం మణుగూరు పట్టణంలోని డీవీఫంక్షన్‌హాలు నందు పోలీస్‌కుటుంబాలకు హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపును మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు మణుగూరు సబ్‌డివిజన్ పోలీస్‌లకు, వారి కుటుంబసభ్యులకు వైద్యపరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా హెల్త్‌క్యాంపు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పనిఒత్తిడిలో ఉండే పోలీసులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్యసౌకర్యం కల్పించేందుకు క్యాంపును ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ హెల్త్‌క్యాంపులో అన్నిరకాల డాక్టర్ల ఆధ్వర్యంలో టెస్టులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్, అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి, ఏడూళ్లబయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఆయా పోలీస్‌స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లల కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

మణుగూరు, (ప్రభాతవార్త), నవంబర్21 :



మండల కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కేంద్రాన్ని గురువారం మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావులు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఉపాధ్యాయిని అద్భుతంగా సేవలు అందజేస్తున్నారని అన్నారు. తొలుత పిల్లలకు డ్రైఫ్రూట్స్, స్వీట్స్‌తో కూడిన పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వరరావు, ఏపీఎం అహ్మదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చాటినవిద్యార్థులు

పినపాక (ప్రభాత వార్త), నవంబర్ 21.



జిల్లా స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు 18,19,20 తేదీలలో జరిగిన నేపథ్యంలో మండల పరిధిలోని ఎల్చి రెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు ద్వితీయ బహుమతి పొంది ఉత్తమ ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీరకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు గురువారం పాఠశాల నుంచి మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లిలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన ప్రదర్శనలో విదార్థులు సింధు(10 వ తరగతి), గౌతమి(9వ తరగతి), విద్యార్థినిలు ప్రదర్శించిన డిజాస్టర్ మేనేజ్ మెంట్ థీమ్ నందు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుపొందడం జరిగినదన్నారు. జిల్లా స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇచ్చినందుకు గాను విద్యార్థినులు సింధు, గౌతమిలను పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందలు తెలియజేశారు.

## ఇన్‌స్పైర్ అవార్డ్స్‌లో ఎక్స్‌లెంట్ విద్యార్థుల ప్రతిభ

మణుగూరు, (ప్రభాతవార్త), నవంబర్21 :



ఇటీవల అన్నపురెడ్డిపల్లి టీజీఎస్‌డబ్ల్యూఆర్ స్కూల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్ పోటీల్లో మణుగూరు ఎక్స్‌లెంట్ స్కూలు విద్యార్థులు జిల్లా స్థాయిలో తమ ప్రతిభను చాటి ప్రథమస్థానంలో నిలిచారు. జిల్లాస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎక్స్‌లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండీ.యూసఫ్‌షరీఫ్ గురువారం తెలిపారు. మణుగూరు పైలెట్‌కాలనీ బ్రాంచి హైస్కూలు విద్యార్థులు కె.ప్రియ, హర్షిణీ, దుర్గ, ఎండీ.రిదా ప్రదర్శించిన టెంపరేచర్ కంట్రోల్‌బోర్డు బెడ్‌కూలర్ నమూనాకు జిల్లాస్థాయిలో మొదటిబహుమతి లభించినట్లు తద్వారా రాష్ట్రస్థాయి పోటీలకు అర్హతసాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కె.ప్రియ, హర్షిణీ, దుర్గ, ఎండీ.రిదాలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌లెంట్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ ఎండీ.ఖాదర్, డైరెక్టర్ యాకూబ్‌షరీఫ్, వైజ్ఞానిక నమూనా గైడ్స్ పి.వెంకట్, మేఘన తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్యశిబిరాలను రైతులు సద్వినియం చేసుకోవాలి

పినపాక,(ప్రభాతవార్త), నవంబర్ 21.

వైద్యురాలు ఉజ్వల.జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో (గోపాలమిత్ర గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం) పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యురాలు ఉజ్వల కోరారు.ఇ బయ్యారం పశువైద్యశాల పరిధిలోని టి కొత్తగూడెం గ్రామంలో వైద్యులు ఉజ్వల పరివేక్షణలో గురువారం పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు.వైద్య శిబిరానికి స్థానిక రైతులు 26 గేదెలు, 3 ఆవులు,18 దూడలను తీసుకురావడం జరిగింది.గేదెలను పశువులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు.దూడలకు నట్టల నీవారణ నిమిత్తం మందులు తాగించారు. కరకగూడెం పశు వైద్యులు వసంతి, జిల్లా గోపాలమిత్ర సూపర్వైజర్ బి.లక్ష్మణ్, గోపాలమిత్రులు తాతినేని గోపాలకృష్ణ,సుమన్, ప్రతాప్,రైతులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా స్థాయిలో నవోదయ మోడల్ పరీక్ష

సారపాక, (ప్రభాతవార్త :



గత 19 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నవోదయ లో సీట్లు సాధిస్తున్న బ్రిలియంట్ నవోదయ కోచింగ్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా 2024-2025వ విద్యాసంవత్సరానికి గాను జనవరిలో జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష వ్రాయ బోవు విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించుటకు ఈ నవోదయ మోడల్ పరీక్షను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ నవోదయ కోచింగ్ చైర్మన్ గురు బ్రహ్మ అవార్డు గ్రహీత డా:బి.ఎన్.ఆర్ మాట్లాడుతూ .. సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్‌లో ఈనెల 24వ తేదీన ఆదివారం ఉదయం 9:30 గంటలకు భద్రాచలం ఆర్.టీ.సి బస్ స్టాండ్ వెనుక సిద్దార్థ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ నందు నిర్వహించనున్నట్లు తెలియజేసారు. మెంటల్ ఎబిలిటీ, మాథ్స్, లాంగ్వేజ్ పై ఈ మోడల్ పరీక్ష ఉంటుందని విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో గలరని సూచించారు. నవోదయ మోడల్ పరీక్ష వ్రాయ బోవు విద్యార్థులు ఒక్కరోజు ముందుగా తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసుకోవాలని పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9866283566, 7675040619లను సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :

ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని దుమ్ముగూడెం మండలంలోని సున్నంబట్టి గ్రామంలో పలువురు వాడబలిజ మత్స్యకారులు గురువారం ఘనంగా నిర్వహించారు. సున్నంబట్టి గ్రామసమీపంలో ఉన్న గోదావరి నది వద్ద మత్స్యకార జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో యంబడి అర్జున్, పలువురు వాడబలిజ మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్‌ఫెయిర్ పోటీల్లో దుమ్ముగూడెం ఆశ్రమ విద్యార్థుల ప్రతిభ

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :



జిల్లా స్థాయిలో సైన్స్ ఫెయిర్ పోటీల్లో దుమ్ముగూడెం మండలానికి చెందిన ఐటిడిఏ ఆశ్రమ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ నెల 18,19,20వ తేదీలలో అన్నపురెడ్డిపల్లిలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో దుమ్ముగూడెం మండలంలోని ఏహెచ్ఎస్ నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కంగాల రాజేష్ అనే విద్యార్థి పోకల్ టీం విభాగంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ స్విచ్‌వేషనబుల్ ఫ్యూచర్ అంశంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని ప్రథమ బహుమతిని సాధించాడు. ఈ సందర్భంగా కంగాల రాజేష్‌ను ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం కుంజా శ్రీనివాసరావు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్.ఎం మాట్లాడుతూ .. నిజ జీవితంలో ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్వేశ్వరరావు, నాగభూషనం, కోటేశ్వరరావు, బాలాజీ, గైడ్ ఉపాధ్యాయుడు సురేష్, రవి, కళ్యాణి, డిప్యూటీ వార్డెన్ మల్లంవెంకటేష్, సుభద్ర, శ్యామ్, హరిలాల్, కృష్ణ, పీఈటీవెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దుమ్ముగూడెం మండలం కే.రేగుబల్లి 1 గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు) 10వ తరగతి చదువుతున్న కే.సమీరాకు మేనేజ్‌మెంట్ ప్లాస్టిక్ బ్రిక్స్ ప్రాజెక్టుకు గాను జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి లభించింది. సమీరాను పాఠశాల హెచ్ఎం సకినం సావిత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ గైడ్ టీచర్ జీ.లత, ఎస్.వెంకటేశ్వర్లు, బీ.సుజాత, ఈ.విజయలక్ష్మి, బేబి, తదితరులు పాల్గొన్నారు.



## 10వేలకు చేరువలో బీజేపీ సభ్యత్వ నమోదు

భద్రాచలం అర్బన్, (ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ భద్రాచల పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ నివాసం వద్ద గురువారం జరిగింది. ఈ సందర్భంగా కుంజాధర్మ మాట్లాడుతూ .. గత 80 రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా సభ్యత కార్యక్రమం జరుగుచున్నది అందులో భాగంగా భద్రాచల నియోజకవర్గ నందు 10,000 సభ్యత్వాలకు చేరువలో ఉన్నామని అన్నారు. పట్టణంలోని సభ్యత్వాల నమోదుకు కృషి చేసిన పట్టణ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలో 41 పోలింగ్ బూతులకు 9 శక్తి కేంద్ర ఇన్చార్జిలను నియమించడం జరిగిందని, పట్టణ అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు మొదటి క్రియాశీల సభ్యత్వాన్ని ధర్మాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి మునిశెట్టి నిఖిల్,ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, గద్దం శ్రీహరి, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సుంకర మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## గోసేవకులకు ఎన్నికల్లో పోటీ చేసే హక్కు కల్పించాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

గోసేవ చేసే వారికి ఎన్నికల్లో పోటీ చేసే హక్కును ప్రభుత్వం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర మాజీ జంతు సంక్షేమ బోర్డు సభ్యుడు, గాయత్రి పరివార్ డాక్టర్ సతీశ్ ఖండేల్‌వాల్ అన్నారు. మధ్య ప్రదేశ్ ఉజ్జయినీ జిల్లా సుస్నేర్‌లోని కామధేను గో అభయారన్యం మాల్వాలో జరుగుచున్న ఒక సంవత్సరం వేద్ లక్షన్ గో ఆరాధన ఉత్సవాలలో ఆయన ముఖ్య అతితిగా పాల్గొన్నారు. ఉత్సవాలలో బాగంగా 224వ రోజు చునరీ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గో సేవ చేసే వారికి ఎన్నికట్లో పోటీ చేసే హక్కును చట్టం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాటువేద్, అనితా ఖండేల్‌వాల్, తాళమేళాలతో సమస్త లోక కళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ గోమాత భగవతికి చునరీ సమర్పించారు. గోశాల నిర్వాహకులు స్వామి గోపాల్‌నంద్ సరస్వతి మహారాజ్ కు గో ప్రతిమను బహుకరించి ఆశీర్వదించారు.

## సర్వే వివరాలు పకడ్బందీగా ఆన్లైన్ చేయాలి...

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్..

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 21 - ప్రభాతవార్త:



జిల్లాలో ఈ నెల 9 నుంచి చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో స్వీకరించిన కుటుంబాల వివరాలను అత్యంత పకడ్బందీగా ఆన్లైన్ లో నమోదు చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సూచించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై తగు సూచనలు చేశారు. జిల్లాలో సర్వే విజయవంతంగా జరుగుతుందని, అదే తరహాలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఆన్లైన్ లో ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేసేందుకు చర్యలు చేపట్టబోతున్నామని చెప్పారు. ఇందులో డేటా ఎంట్రీ ఆపరేటర్లు అత్యంత కీలకంగా వ్యవహరించాలని చెప్పారు. కుటుంబాల వివరాలు అంశాల వారీగా ప్రత్యేక ఫార్మేట్ లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. అంశాల వారీగా ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఆన్లైన్ లో నమోదు చేయాల్సిన బాధ్యత ఆపరేటర్ల పై ఉందని అన్నారు. ఒక్కొక్క ఆపరేటర్ కు నిర్దేశించిన కుటుంబాల సంఖ్య ఆధారంగా ఆన్లైన్ లో వారి వివరాలను నమోదు చేస్తారని చెప్పారు. వివరాలను ఆన్లైన్ నమోదు ప్రక్రియను సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఆన్లైన్ నమోదు ప్రక్రియ విషయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సంజీవరావు, మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.

## సీఎంపీఎఫ్ కమిషనర్‌ను కలిసిన రజాక్

రుద్రంపూర్, నవంబర్ 21 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, సీ.ఎం.పీ.ఎఫ్, కమిషనర్ తో మాట్లాడటం జరిగింది, సీ.ఎం.పి.ఎఫ్,చిట్టిలలో జమైన ఖాతాకు సంబంధించి తేడాను కమిషనర్ వివరించడం జరిగింది.సీ.ఎం.పి.ఎఫ్ ఖాతాలో 2021-2022 మార్చి వరకు జమైన సి.ఎం.పి.ఎఫ్, పై 8 శాతం వడ్డీ ఇచ్చేవారు, ఇప్పుడు 2022-2023 నుండి కేంద్ర ప్రభుత్వం సీ.ఎం.పి.ఎఫ్ పై వడ్డీ తగ్గడంతో 2023లో జమ అయిన సీ.ఎం. పి.ఎఫ్ ఖాతా 7.8 మాత్రమే ఇవ్వడం జరుగుతుంది అని సిబ్బంది తెలిపారు. కావున సీ.ఎం.పి.ఎఫ్ ఖాతాలో తేడా జరిగింది ఈ తేడాలను ఉద్యోగులకు తెలియ చేయాలనీ ఐఎన్టియుసి యూనియన్ ద్వారా జీ.ఎం,మరియు సి.యం.పి.ఫ్ కమిషనర్ ను కోరడం జరిగింది..

## మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి: సిఐ



గుండాల, ప్రభాతవార్త:

విద్యార్థులు, యువత మద్యం, గంజాయి, మద్యమానంకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని గుండాల సిఐ రవిందర్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుకు ర్యాగింగ్, గజాయి, మద్యపానం క్రమశిక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదుల్లో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలపై శ్రద్ధపెట్టాలని అన్నారు. క్రమశిక్షణతో చదువుతూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు లక్ష్యంను ఎంచుకుని ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం సమాజాన్ని పెడదోవ పెట్టిస్తున్న ర్యాగింగ్, మద్యం, గంజాయి, కొకైన్ వంటివి విద్యార్థులను, యువతను పెడదోవపట్టిస్తున్నాయాని పేర్కొన్నారు. విద్యార్థుల, యువత పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వారి నడవడికను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ర్యాగింగ్ చేసినా, డ్రగ్స్ తీసుకున్నా కఠినమైన చర్యలు ఉంటాయని చట్టపరంగా కేసులు నమోదైతే ఎంత చదువుకున్నా జీవితం వృథా అవుతుందని అన్నారు. మైనర్ విద్యార్థులు వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. మత్తు పదార్థాలు సేవిస్తున్నా, విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజమౌళి, పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పురోహితుల సంఘం వనసమారాధన

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



నేడు శుక్రవారం పురోహితుల సంఘం ఆధ్వర్యంల కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని సింగరేణి మండలం భీక్యాతండా లజ్మీర బిచ్చానాయక్ మామిడి తోటలో నిర్వహిస్తున్నట్లు అర్చకుల సంఘం అధ్యక్షుడు కొత్తలంక కైలాస శర్మ తెలిపారు. గురువారం కోటమైసమ్మతల్లి ఆలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పురోహితులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా అర్చక సంఘం ఆధ్వర్యంలో పవిత్ర కార్తీక మాసంలో పురోహతులకు ఆటవిడుపుగా ఈ కార్తీక వనసమారాదన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పురోహితులందరూ ఒకే చోట వనసమారాధన కార్యక్రమంలో కలుసుకుని కష్టసుఖాలను పంచుకునేందుకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్తీక వనసమారాధన కార్యక్రమంలో అర్చకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. సింగరేణి, గార్ల, కామేపల్లి, రఘునాథపాలెం మండలాలతో చుట్టుపక్కల మండలాల అర్చకులు సైతం ఈ కార్తీక వనసమారాధన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

## ఈ నెల 26న వాహనాల లక్కీడ్రా

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితలగని, ఏరియా వైద్యశాలలో అద్దె వాహనాలకై దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 26వ తేదీన డ్రా ద్వారా ఎంపిక చేయనున్నట్లు జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ అద్దెవాహనాలకై అక్టోబర్ మాసంలో టెండర్ దాఖలు చేసిన వారి సమక్షంలోనే డ్రా తీయబడుతుందని అన్నారు. టెండర్ కమిటీ ఆధ్వర్యంలో 26వ తేదీ జీఎం కార్యాలయంలో తేదీ సాయంత్రం 3:30కి లక్కీ డ్రా నిర్వహించి టెండర్ వేసిన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. టెండర్ వేసిన ప్రతి ఒక్కరు సకాలంలో లక్కీ డ్రాలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఆదివాసీల సంక్షేమమే ప్రధాన లక్ష్యం



టేకులపల్లి, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ బి రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశానుసారం బోడు పోలీస్ వారి ఆధ్వర్యంలో ఆదివాసీల సంక్షేమంలో భాగంగా గొత్తి కోయల గ్రామం సిద్ధారంలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా... ఎన్ చంద్ర భాను మాట్లాడుతూ.... ఆదివాసీల సంక్షేమం మరియు వారి ఆరోగ్యమే మా ప్రధాన లక్ష్యం అని మూఢనమ్మకాలు వదిలి ఆరోగ్యశాఖ వారు ఇచ్చే సూచనలు తూచా తప్పకుండా పాటిస్తూ చక్కటి పోషకాహారం తీసుకుంటూ మంచి ఆరోగ్యకరమైన జీవితం గడపాలని అన్నారు. బాల్య వివాహాలు నేరం అని కనీసం అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు చేసుకోవాలని అన్నారు .ఇద్దరు పిల్లలతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవాలని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. సంఘ విద్రోహశక్తులను ప్రోత్సహించవద్దని మీ గ్రామానికి మీరు కాకుండా ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని స్థానిక గొత్తి కోయలను కోరారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ తాటిపాముల సురేష్ గారు బోడు సబ్ ఇన్స్పెక్టర్ పి శ్రీకాంత్ ఇండిజినియస్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ట్రస్ట్ వైద్యాధికారి డాక్టర్ బద్రు నాయక్ సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య విస్తరణ అధికారి దేవా హెల్త్ సూపర్వైజర్ పోరండ్ల శ్రీనివాస్, ధనసరి రాంబాబు, అరుణాదేవి ,స్రవంతి, సారమ్మ ,పంచాయతీ కార్యదర్శి కోరం సునీల్ కుమార్ ,మాజీ ఎంపీటీసీ కొరస ఈశ్వరయ్య, పటేల్ మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు గుండాల విద్యార్థులు



గుండాల, ప్రభాతవార్త:

గుండాల గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం విప్పా సత్యనారాయణ, పీడీపి బాబురావు, పీఈటీ పి బుచ్చయ్య తెలిపారు. 2024-25స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్.జి.ఎఫ్ అండర్ 14 బాలుర గేమ్స్ తెలంగాణ రాష్ట్రం తరపున వారణాసిలో వాలీబాల్ నేషనల్ గేమ్స్‌కు పాఠశాల విద్యార్థులు ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పోటీలకు ఇ.సన్నీ, వై.సవదీప్‌లు ఎంపికయ్యారని, మెదక్ చేగుంటలో నవంబర్ 16, 18తేదీల్లో తెలంగాణ స్థాయి వాలీబాల్ క్రీడల్లో అత్తుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ స్థాయిలో సైతం రాణించాలని అన్నారు.

# ఇళ్ళ స్థలాలకోసం పోరాడుతున్న ఆదివాసీలకు సంపూర్ణ మద్దతు



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
మండలంలోని వినాయకపురం శివారు ఎర్రగుంటపల్లి ఆదివాసీ పేదలు ఇళ్ళ స్థలాల కోసం జరుపుతున్న పోరాటానికి సిపిఐఎంఎల్మాస్లైన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆ పార్టీ కేంద్ర కమిటి సభ్యులు కెచ్చెల రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎర్రగుంటపల్లి వద్ద పేదలు ఇంటి స్థలాల కోసం చేస్తున్న పోరాటానికి మద్దతుగా అక్కడ పర్యటించి వారికి సంఘీభావాన్ని తెలిపి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో పేద ప్రజలు నివేశ స్థలం కోసం పోరాటం చేయవలసి రావడం దురదృష్టకరమని అన్నారు. ప్రజల కనీస అవసరాలైన చదువు, ఉపాధి, నివసించడానికి స్థలాలు ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం కనీసధర్మం అని అన్నారు. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి ఇంటిస్థలాల కోసం పోరాటం చేస్తున్న వారికి న్యాయం చేయాలని లేకుంటే ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్, కుంజా అర్జున, పండా ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# వారోత్సవాలు మరచిన గ్రంథాలయాధికారులు

**-అసలు గ్రంథాలయం ఉందా..అనే సందేహం.-కూసుమంచి శాఖా గ్రంథాలయంలో**
**-వారోత్సవాలు నిర్వహించని అధికారులు-గ్రామీణ స్థాయిలో అవగాహన రాహిత్యం**
**-కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు -చుట్టపు చూపుగా అధికారుల తీరు**
**-ఆయారాం..గయారాం..అన్నట్లు వ్యవహరించి -ఆర్థిక నేరానికి పాల్పడుతున్న సిబ్బంది..**

*కూసుమంచి, (ప్రభాతవార్త) :*
గ్రంథాలయాలపై అవగాహన కల్పించడం, పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ప్రతిసంవత్సరం నవంబర్ 14నుంచి 20వరకు గ్రంథాలయ వారోత్సవాలు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. అందులో భాగంగా గ్రంథాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు అధికారులు చేపట్టాలి. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించడం గ్రంథాలయ అధికారుల ప్రధాన బాధ్యత. అలాంటి అధికారులు కూసుమంచి మండల కేంద్రంలో ఉన్న శాఖ గ్రంథాలయంలో కనీసం వారోత్సవాలు నిర్వహించకపోవడం శోచనీయం. గ్రంథాలయాల వారోత్సవాలు ప్రారంభమైననాటినుంచి ముగిసే వరకు కనీసం గ్రంథాలయంవైపు కన్నెత్తి కూడా చూడకపోవడంపై మండలకేంద్రంలోని పఠనాసక్తిపరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### పోటీ పరీక్షలపట్ల అవగాహన ఏది..?

గ్రంథాలయాల వారోత్సవాలలో భాగంగా అధికారులు ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పించాలి. పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకాల పుస్తకాలు గ్రంథాలయాలలో అందుబాటులో ఉన్నాయని తెలియజేయాల్సిన బాధ్యత అధికారులదే. కానీ కూసుమంచి శాఖా గ్రంథాలయాధికారుల తీరు



అందుకు భిన్నంగా ఉంది. వారంలో ఒకసారి విధులకు వస్తూ, వచ్చినరోజు కూడా ఒక్క పూటకే ఉఢాయిస్తూ ప్రభుత్వ జీతం పొందుతూ ఆర్థిక నేరానికి పాల్పడుతున్నారు.

### డిజిటలైజ్ అవుతున్న గ్రాథాలయాలు..

ప్రస్తుత కంప్యూటర్ కాలంలో గ్రంథాలయాలు డిజిటలైజ్ చేస్తున్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం, కథలు, ఆటలు, క్విజ్, పాటలు, డాన్సులు కంప్యూటర్, పుస్తక పఠనం తదితర పోటీలు గ్రంథాలయం ఉన్న ఏరియాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుని నిర్వహించాల్సి ఉంది. ఈ పోటీలు కూడా ఎటువంటి ముందస్తు నమోదు లేకుండానే విద్యార్థులు పాల్గొనవచ్చు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు వారోత్సవాల ముగింపు సందర్భంగా జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేయాలి. అలాంటిది గ్రామీణస్థాయిలో విద్యార్థులకు గ్రంథాలయాల పట్ల కనీస అవగాహన కల్పించడంలో కూసుమంచి గ్రంథాలయ అధికారులు విఫలం అయ్యారు.

### పరిపూర్ణమైన జ్ఞానానికి దిక్సూచి..

పరిపూర్ణమైన జ్ఞానానికి దిక్సూచీలాగా ఉండాల్సిన గ్రంథాలయాలకు భవిష్యత్తు లేదనే కొద్దిమంది వాదనకు అధికారులు వ్యవహరిస్తున్న తీరు బలం చేకూరుస్తుంది. ప్రస్తుతం ఇంటర్నెట్ విస్తరిస్తున్న నేపథ్యంలో పరిపూర్ణమైన జ్ఞానం, అవగాహన రావాలంటే పుస్తకానికి ప్రత్యామ్నాయం లేదు. కానీ అలాంటి విజ్ఞాన బాండాగారాలకు అధికారుల అలసత్వంతో మనుగడ ప్రమాదంలో ఉంది.

### కనీస వసతులు కరువు..

నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారు అందుకు గ్రంథాలయాలనే ఆశ్రయిస్తారు. అలాంటి కూసుమంచి గ్రంథాలయంలో చదువరులకు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. సరైన వసతి, ఫర్నీచర్, కుర్చీలు అందుబాటులో లేక నానా అవస్థలు పడుతున్నా అధికారులు మాత్రం వచ్చామా..వెళ్లామా..జీతం తీసుకున్నామా అన్న తీరుగా వ్యవహరిస్తున్నారు.

# ఆయుర్వేద వైద్యశిబిరాన్ని విజయవంతం చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్21 :*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ సీఈఆర్క్లబ్ నందు ఈ నెల 22న నిర్వహించనున్న సింగరేణి ఆయుర్వేద వైద్యశిబిరాన్ని విజయవంతం చేయాలని ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ కోరారు. ఆయన గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్కు చెందిన ప్రముఖ మాతా రీసెర్చ్ ఆఫ్ ఆయుర్వేద వైద్యాలయానికి చెందిన సీనియర్ వైద్యులు డాక్టర్ విశ్వనాథమహర్షి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. మణుగూరు ఏరియా పీవీకాలనీ సీఈఆర్క్లబ్ నందు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఈ అవకాశాన్ని ఏరియా సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## చెకుముకి మండల స్థాయి పరీక్షలు విజయవంతం



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 21 - ప్రభాతవార్త:*
స్థానిక బాబుక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చెకుముకి చుంచుపల్లి మండల స్థాయి పరీక్షలు నిర్వహించబడ్డాయి. మొత్తంగా 10 పాఠశాలలు పాల్గొనగా జిల్లా స్థాయికి బాబుక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ పాఠశాలల నుండి ఎంపికయ్యారు. పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నీరజ అందచేశారు. ఈ కార్యక్రమంలో జే.వి.వి మండల బాధ్యులు సాంబల సాయి బాబా, ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, సునందిని, సీతా, ఉషారాణి, పుష్పరాణి, వెంకటేశ్వర్లు, చందర్ రావు , అక్బరు లు పాల్గొన్నారు




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## జిల్లా స్థాయి చెకుముఖి పోటీలకు ఎంపిక



*దమ్మపేట రూరల్, నవంబర్ 21 ప్రభాతవార్త :*
జిల్లా స్థాయి లో జరిగే చెకుముఖి పోటీలకు స్థానిక సెయింట్ మేరిస్ విద్యార్థులు ఎంపిక అయ్యారు. ఈ మేరకు స్థానిక జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముఖి పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారు.వీరిలో 10వ తరగతి కి చెందిన జి.యశ్విత ,9వ తరగతి కి చెందిన ఎన్.రేణా , 8 వ తరగతి కి చెందిన హిమేష్ లు ఎంపిక కాబడ్డారు.వీరి ఎంపిక పట్ల సెయింట్ మేరిస్ ప్రిన్సిపాల్ , కరస్పాండెంట్ ఫాదర్ రాజు , ఉపాధ్యాయులు ,సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్.ఉపాధ్యాయులు రాంబాబు ,భాస్కరాచారి ,అత్తిలి శ్రీనివాసరావు ,నాగేశ్వరరావు, అమృత కుమారి ,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థికి సత్కారం



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 21 ప్రభాతవార్త:*
జిల్లా వైజ్ఞానిక సదస్సులో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైన స్థానిక హైస్కూల్ విద్యార్థిని గురువారం ఘనంగా సత్కరించారు. పాఠశాలకు చెందిన నాగ సాయి కౌశిక్ జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ క్రమంలో ప్రధానోపాధ్యాయురాలు హరిత అధ్యక్షతన పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎంతో పాటు వాసవిక్లబ్ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నాగ సాయి కౌశిక్కు రూ.1000లు అందజేసి సత్కరించారు. ఈ క్రమంలో హెచ్ఎం హరిత మాట్లాడుతూ తన ప్రాజెక్టును మరింత అభివృద్ధి పనరచుకొని రాష్ట్రస్థాయిలో కూడా విజయాన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల విశ్వబ్రాహ్మణ నూతన కమిటి ఎన్నిక

*తల్లాడ, నవంబర్ 21, ప్రభాతవార్త*



మండల విశ్వబ్రాహ్మణ సంఘం వ్యవస్థాపకులు బాజోజు శేషభూషణరావు ఆధ్వర్యంలో నూతన కమిటి ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా రుద్రాక్ష నరసింహాచారి, ప్రధాన కార్యదర్శిగా తాటి కొండ కృష్ణ, ఉపాధ్యక్షులుగా ఇందోజు రవి, కోశాధికారిగా గంటల వెంకటాచారి, జాయింట్ సెక్రటరీగా రుద్రాక్ష బ్రహ్మం, గౌరవ సలహాదారులుగా ఇందోజు బ్రహ్మయ్య, బండారు వీరబ్రహ్మాచారి, ఉల్లి శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలిగా తాటికొండ పద్మావతి, మహిళా కార్యదర్శిగా కె. సునీతలను ఎన్నుకున్నారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం సంఘం పనిచేయాలని తిప్పర్తి శివ కోరుతూ నూతన కమిటీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం సోదరులు, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలులేకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలి

*కొణిజర్ల నవంబర్ 21ప్రభాత వార్త :*

రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ ఎటువంటి నిబంధనలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు కొనిజర్లలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశం చింతపల్లి ప్రసాదు అధ్యక్షతన జరిగింది దీనికి ముఖ్య స్అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు దళారీలు మోసం చేస్తున్నారని ప్రభుత్వమే రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేయడం సంతోషకరమని అయితే తేమని. తరుగు అని రకరకాల నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టడం తగదన్నారు కావున ఎటువంటి నిబంధనలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. అదేవిధంగా రైతులకు



రైతుబంధు డబ్బులు అకౌంట్ లో వేయాలని. ఈనెలాఖరులోగా మిగిలిన రైతులకు పూర్తి రుణమాఫీ చేసి రైతులకు అండగా ఉండాలన్నారు అదేవిధంగా లగచర్ల లో నిబంధనలకు విరుద్ధంగా రైతుల వద్ద నుండి భూములు లాక్కోవద్దని బహిరంగ మార్కెట్ ధర ప్రకారమే భూమి కొనుగోలు చేయాలని అదేవిధంగా అక్కడ ఉన్నటువంటి బాధితులు ఇటీవల భూ సర్వే కి వెళ్లిన జిల్లా కలెక్టర్ అధికారులపై దాడి చేయడం సరికాదన్నారు దీన్ని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు అదేవిధంగా ప్రభుత్వం వచ్చి పది నెలలుగా వస్తున్న కొత్త పింఛన్లు మరియు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఇవి అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, పార్టీ జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ,పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు,తాత పద్మ,దొడ్డపునేని కృష్ణార్జున రావు, బొడ్డుపల్లి వీరబద్రం,ధారగాని రాములు, అన్నారపు వెంకటేశ్వర్లు, షేక్ అఫ్జల్,కూరెల్లి సరోజినీ, లింగాల దానయ్య ,పుల్లూరు వెంకటేశ్వర్లు,జోనే బోయిన అంజయ్య, హరి,చందు, ఉన్నారు.

# నిబద్ధతగల పేదల నాయకుడు పాపగంటి

*.కొణిజర్ల నవంబర్ 21 ప్రభాత వార్త :*

మండల పరిధిలో గల చిన్నమనగాల గ్రామానికి చెందిన మాజీ మిలటరీ కమాండెంట్ ,మాజీ సర్పంచ్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు పాపగంటి నాగభూషణం ఇటీవలే గుండెపోటుతో మరణించినారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణ మాదిగ బుధవారం రాత్రి నాగభూషణం గృహానికి చేరుకొని ఆయన సమాధి,చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి,కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుడు పాపగంటి నాగభూషణం జీవిత ప్రయాణం దేశ రక్షణతోనే మొదలై, ఆ తదనంతర పరిణామాల కాలంలో



తన అణగారిన పేద వర్గాలపై అగ్రవర్ణాలు చూపెడుతున్న బలమైన వివక్షను చూడలేక, పేద ప్రజల క్షేమమే ధ్యేయంగా మలుచుకొని అంబెడ్కర్ చూపించిన సిద్ధాంతంలో నడవాలని తన మిలటరీ పదవికి రాజీనామా చేసి, తన జీవితకాలం పేద ప్రజల క్షేమం కోసం కృషి చేస్తూనే, మాజీ సర్పంచ్గా, దశాబ్ద కాలం పాటు ఎమ్మార్పీఎస్ కొణిజర్ల మండల నాయకుడిగా పేద ప్రజల పక్షాన వివిధ పోరాటాలు చేసిన నిబద్ధతగల గొప్ప నాయకుడని ఇంత త్వరగా మన నుండి దూరమవడం బాధాకరమని, ఆయన లేని లోటు పూడ్చలేనిదని తెలిపి అయన సేవలను కొనియాడి, కుటుంబ సభ్యులు, మండల ప్రజలు,గ్రామస్తులు,ధైర్యంగా ఉండాలని సూచించి ఎల్లవేళలా ఎంఆర్పీఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం అదే గ్రామానికి చెందిన సీనియర్ ప్రైవేట్ లెక్చరర్ పాపగంటి యోబు సార్ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా, మండల అధ్యక్ష కార్యదర్శులు,నాయకులు,పలు గ్రామాల నాయకులు, ప్రజలు ఉన్నారు.

# ముదిరాజుల ఐక్యతతోనే హక్కుల సాధన

*కారేపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త:*

చెరువుల పరిరక్షణకు పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని, ఆక్రమణదారుల నుంచి చెరువులను కాపాడాలని.. ముదిరాజ్ సంఘం, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు తురక రాంబాబు, టి నారాయణలు అన్నారు. గురువారం కారేపల్లి లో సింగరేణి గ్రామ శాఖ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో.. ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా.. కారేపల్లి పెద్ద చెరువు ఒడ్డున, కారేపల్లి బస్టాండ్ సెంటర్లలో .. మత్స్య సహకార సంఘం, ముదిరాజ్ సంఘం ల జెండాలను ఎగురవేశారు. అంతకుముందు ముదిరాజ్ సంఘం సభ్యులు కారేపల్లి బస్టాండ్ సెంటర్ నుంచి సినిమా హాల్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, గణేష్ సెంటర్ల మీదుగా ర్యాలీగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెరువుల్లో చేపలు పెంచుకొని జీవనాధారంగా జీవిస్తున్న ముదిరాజు కుటుంబాలను పాలక ప్రభుత్వాలు రుణ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని అన్నారు. గ్రామాల్లో చెరువు శిఖం భూములను కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని, వారిని మత్స్యకారులు అడ్డుకుంటే, మీకు శిఖం భూమితో సంబంధం ఏమిటి, మీరు కేవలం చెరువులో చేపలు మాత్రమే పట్టుకోవాలని ఎదురు దాడికి దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శిఖం భూములను కాపాడాల్సిన అధికా రు లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో... దోచుకున్న వారిదే రాజ్యంగా పరిస్థితి మారిందన్నారు. కారేపల్లి పెద్ద చెరువు శిఖం భూములను కొంతమంది వ్యక్తులు ఆక్రమించు కుంటే, మత్స్యకారులు.. 100 రోజులకు పైగా దీక్షలు చేసి పోరాటం చేశారని, స్పందించిన జిల్లా



కలెక్టర్ చెరువుకు హద్దులు నిర్ణయిస్తామని హామీ ఇచ్చి, ఆ తర్వాత మిన్న కుండిపోయారన్నారు. ఇప్పటికైనా.. ప్రజాప్రతినిధులు, అధికారులు చెరువులను కాపాడి, ముదిరాజులకు మత్స్య కార్మికులకు జీవనాధారమైన చెరువులను అప్పగించి, పరిరక్షణ బాధ్యతలను ఇవ్వాలన్నా రు. అదేవిధంగా.. ముదిరాజుల ఆర్థిక సామాజిక ఎదుగుదలకు ప్రభుత్వాలు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు తురక సాంబయ్య, బోళ్ల రామస్వామి, గంగారబోయిన సత్యనారాయణ, పెద్దమ్మ సత్యం, తురక నారాయణ, తురక రాంబాబు, గంగరబోయిన యాదగిరి, గంగారబోయిన శ్రీను, పెద్దమ్మ పుల్లయ్య, పాల్గొన్నారు.

## వాల్యాకు ఘన నివాళులు అర్పించిన కట్ల

*వైరా, నవంబర్21,ప్రభాతవార్త:*

వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సోదరుడు మాలోతు వాల్యా మృతదేహానికి నివాళులు అర్పించిన టిపిసిసి కార్యదర్శి కట్ల రంఆరావు కొత్తగూడెం మండలం కారుకొండ రామవరం గ్రామం నందు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సోదరుడు మాలోతు వాల్య గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు, పొదిల హరినాథ్, కోసూరి శ్రీను తదితరులు మాలోతు వాల్యా పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుం బసభ్యులను ఓదార్చారు. అనంతరం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అతని



సోదరుడు మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఫిల్టర్ బెడ్స్ ఏర్పాట్లను పరిశీలించిన ఈ ఈ

*కారేపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త*

సింగరేణి మండలం గాంధీనగర్ సమీపంలో గల రెసిడెన్షియల్ పాఠశాలను గురువారం ఆర్డబ్ల్యూసి ఈ ఈ పుష్పలత సందర్శించారు. ఖమ్మం అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు సూచనల మేరకు ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను పరిశీలించి నీటి వసతి ఏర్పాట్లను చూశారు ప్రస్తుతం ఈ పాఠశాలలో 490 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన బోరు ద్వారా త్రాగునీటి విద్యార్థులకు సరఫరా చేస్తున్నారు. విద్యార్థులకు త్రాగునీటి సరఫరా లో ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వీలుగా ఫిల్టర్ బెడ్స్ ఏర్పాటు ఇతర సదుపాయాలన గుర్తించి జిల్లా అధికార యంత్రాంగానికి నివేదిక సమర్పించనున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు తీసుకుంటున్న సదుపాయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వాక ఇంజనీర్ నరసింహారావు మండల పంచాయతీ అధికారి పల్జెల రవీంద్రప్రసాద్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్రరావు పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల హక్కుల సాధనే మజ్దూర్ యూనియన్ లక్ష్యం

*కారేపల్లి,నవంబర్ 21 ప్రభాతవా*

క్త్రార్మికుల హక్కుల సాధనే మజ్దూర్ యూనియన్ లక్షయమని,వారు చేసిన సేవలకు గుర్తుగా యూనియన్ ని గెలిపించుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మజ్దూర్ యూనియన్ నాయకులు అన్నారు. గురువారం ఖాజాబాబా మజ్దూర్ యూనియన్ డోర్నకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కారేపల్లి సెక్షన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం పుట్టిందే మజ్దూర్ యూనియన్ అని,కార్మికులకు మజ్దూర్ యూనియన్ చేసిన సేవలను గుర్తుచేస్తూ,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న మజ్దూర్ యూనియన్ ను అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ డోర్నకల్ బ్రాంచ్ చైర్మన్ చరణ్ నాయక్,సెక్రటరీ అంజయ్య,అసిస్టెంట్ సెక్రటరీ బాలాజీ,అక్షయ్ కుమార్,స్వామి,శ్రీను,సునీల్,రమేష్,రవి,రాందాస్, అమర్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య తలెత్తకుండా విస్తృతమైన చర్యలు



*కారేపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త*

పంచాయతీలలో నీటి సమస్యలు తలెత్తకుండా విస్తృతమైన చర్యలు చేపట్టామని ఆర్డబ్ల్యూఎస్ పుష్పలత అన్నారు. సింగరేణి గ్రామపంచాయతీ కార్యాలయానికి గురువారం కార్యనిర్వాహక ఇంజనీర్ గ్రామీణ నీరు సరఫరా ఇంటర్ విభాగం పుష్పలత ఆకస్మిక సందర్శన చేశారు గ్రామపంచాయతీ నీటి సరఫరా రికార్డులను పరిశీలించారు. మంచినీటి ట్యాంకుల పరిశుభ్రత క్లోరినేషన్ నిర్వహిస్తున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు . ఈ విషయంలో ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ నవీన్ తగు సూచనలు సూచించారు. ఈ సందర్భంగా ఈ ఈ పుష్పలత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తక్షణమే బోర్ల మరమ్మత్తులు పరిశీలించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఏవైనా అంతరాయాలు జరిగితే ఆయా గ్రామపంచాయతీలో నీటి సమస్య తలెత్తకుండా గతంలో ఏర్పాటు చేసిన అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. పంచాయతీల వారీగా మంచినీటి సరఫరా జరుగుతున్న విధానం పై సమగ్రంగా పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోమండల పంచాయతీ అధికారి రవీంద్ర ప్రసాద్ ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ నరసింహారావు ఏఈ నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# సాయిస్ఫూర్తిలో బి ఫార్మసీ కళాశాల ఏర్పాటు




సత్తుపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త

మారుమ్మల ప్రాంతాల్లోనే విద్యార్థిని విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను అందించాలని సదుద్దేశంతో సత్తుపల్లి మండలం బి గంగారం లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు దేశ విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించిన ప్రముఖ పారిశ్రామికవేత్త విద్యాధికులు హెటిరో డ్రగ్ అధినేత రాజ్యసభ సభ్యులు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసార దిరెడ్డి మరోఅడుగు ముందుకేసి ఫార్మసీరంగంలో విద్యార్థులకు భవిష్యత్తు కల్పించాలని గురువారం బీఫార్మసీ కళాశాలను మొదటి సంవత్సరం విద్యార్థుల తరగతులను జేఎన్టీయూ కళాశాల హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ బి కృష్ణమోహన్ తో లాంచనంగా ప్రారంభించడం జరిగింది అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ కృష్ణమోహన్ వ ా ట ా ్ల డ ు త ూ ా ఫార్మా స్యూటిక ల్ సైన్సెస్ కళాశాల బీఫార్మసీ విద్యకు ఉన్న ఔన్నత్యాన్ని వివరిస్తూ దేశ, విదేశాల్లో ఎందరో తమతమ నైపుణ్యాలు ప్రదర్శిస్తూ ఉన్నత శిఖరాలు చేరుకోగలిగారని అంతటి విద్య మీకు అందుబాటులో రావటం చాలా సంతోషదాయకమని కృష్ణమోహన్ అన్నారు ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు, హెటిరో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి. పార్థసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ శ్రీమతి బండి. అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ విద్యార్థులను ముందుగా వారికి తమ దీవెనలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. తమ కళాశాలలో బీఫార్మసీ నాలుగు సంవత్సరాలు విజయవం తంగా మరియు మెరిట్ తో పూర్తి చేసిన వారికి 100 ఉద్యోగం ఉందని విద్యార్థినీ, విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల మరియు హెటిరో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ సెక్రెటరీ కస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులకు మెడికల్ విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ప్రాంరంభిచటం జరిగిందని చెప్పారు. ఈ విద్య సంవత్సరం నుంచి బిఫార్మసీ విద్యను విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ సంస్థ నుంచి ప్రారంభించి నూతన కళాశాల భవనమునకు గతంలోనే ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు, హెటిరో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ శ్రీ బండి. పార్థసారథిరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయపడిందని అయితే శరవేగంతో నిర్మాణ పనులు జరుగుచున్నవని తెలియడానికి సంతోషిస్తున్నామని చెప్పారు. హెటిరో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొండా. రవికుమార్ మాట్లాడుతూ తమ కళాశాలకు కావలసిన ఫార్మా, ఫార్మా కెమికల్స్, ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్స్ మరియు లైబ్రరీ బుక్స్ ఇప్పటికే అందుబాటులో తీసుకురావడం జరిగిందని చెప్పారు. కళాశాల పరీక్షల విభాగం ఇన్ చార్జి పి. నాగరాజు అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ ఆర్22 రెగ్యులేషన్ తో ప్రారంభమయ్యే ఈ విద్య సంవత్సరం ప్రారంభమవుతుంది జేఎన్టీయూ కళాశాల వారి ఆదేశానుసారం 80 హాజరు మాండేటరీతో నడవడం జరుగుతుందని 8 సెమిస్టర్లు విధానంతో క్రెడిట్ పాయింట్స్ తో అమలవుతుందని చెప్పారు. అంతేకాకుండా మొదటి సంవత్సరం సెమిస్టర్(11,12)రెండవ సంవత్సరం సెమిస్టర్(21,22)అనిబ్యాక్లాగ్లు లేకుంటేనే మూడవ సంవత్సరంలోకి ప్రవేశ ఉంటుందని విద్యార్థినీ, విద్యార్థులకు కూలంకుషంగా వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు మరియు కళాశాల సిబ్బంది ఫ్యాకల్టీ మెంబర్స్ నాన్ టీచింగ్ మెంబర్స్ పాల్గొనడం జరిగింది.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## వేంసూర్ లో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్



వేంసూర్, నవంబర్ 21 ప్రభాతవార్త.

ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంసూరు లో జరిగిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఆంగ్ల మాధ్యమంలో కందుకూరు ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, చౌడవరం ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. మరియు తెలుగు మాధ్యమంలో అడసర్లపాడు ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం సాధించింది. ప్రైవేటు పాఠశాలల స్థాయిలో వివేకానంద విద్యాలయం మొద్దులగూడెం ప్రథమ స్థానం లొ నిలిచింది. ఈ కార్యక్రమంలో వేంసూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, చెకుముకి మండల కోఆర్డినేటర్ బి. కె. నరసింహారావు ,ఇతర పాఠశాలలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై చర్చించిన ఏఐటీయూసీ



సత్తుపల్లినవంబర్ 21 ప్రభాతవార్త

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సత్తుపల్లి బ్రాంచి కార్యవర్గ సమావేశం గురువారంజరిగింది. ఈ సమావేశం నందు జె వి ఆర్ ఓసి, కిష్టారం ఓసి, సత్తుపల్లి సి. హెచ్. పి లో కార్మికులు ఎదుర్కొంటున్న ఈవిధ రకాల సమస్యలపై చర్చించడం జరిగిందిస్ ఈ సమావేశం నందు ముఖ్య అతిథిగా సెంట్రల్ ఆర్గనైజ్ కార్యదర్శి వీరస్వామి పాల్గొని సమావేశం నందు సత్తుపల్లి స్థానిక సమస్యల పట్ల చర్చించడం జరిగినది. సత్తుపల్లి బ్రాంచి కార్యదర్శి సముద్రాల సుధాకర్ మరియు ఈ కార్యక్రమం నందు బ్రాంచి జాయింట్ కార్యదర్శి భరణి, జెవిఆర్ పిట్ కార్యదర్శి నరసింహారావు, కిష్టారం పిట్ కార్యదర్శి కిషోర్ కుమార్, జి నాగేశ్వర రావు, మొహనమురళి, వీరబద్రు, మోతీలాల్, కోటేశ్వర రావు, వినయ్ కుమార్, నరేందర్, మహేష్, రాంమోహన్, శ్రావణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ షుగర్ ఫ్యాక్టరీలో క్రషింగ్ ప్రారంభం

కల్లూరు, నవంబర్ 21, ప్రభాతవార్త

కల్లూరులో గల కాకతీయ షుగర్ ఫ్యాక్టరీలో 2024-25 సంవత్సరం సీజన్‌గాను చెరుకు క్రషింగ్‌ను గురువారం చల్లగుండ్ల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ వారు రైతులకు ఇచ్చే ప్రోత్సాహకాలను, చెరుకు ధరను ప్రకటించారు.





ఈ సీజన్‌లో 60 వేల టన్నులు గానుగ ఆడుటకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం చెరుకు ర ఒక్కటికి రూ. 3200గా ప్రకటించడం జరిగిందని తెలిపారు. 2024-25 సీజన్ చెరుకు నాటుటకు 41/2 అడుగుల దూరం నాటిన రైతులకు ఒక ఎకరానికి రెండు టన్నుల విత్తనాలు ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. 41/4 దూరం మొక్కలు నాటిన రైతులకు ఎకరానికి ఖరీదు ఉచితంగా ఇవ్వబడునని తెలిపారు. దూర ప్రాంతం నుండి చెరుకు రవాణా చేయు జోన్ రైతులకు 55 కి.మీ దాటిన తరువాత ప్రతి టన్నుకు ప్రతి కిలోమీటర్‌కు ఉచిత రవాణా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులంతా ఈ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకతీయ షుగర్స్ సివిల్స్ ఇంజనీర్ రఘునాథబాబు, చెరుకు అభివృద్ధి సంస్థ చైర్మన్ కాస్తాల నరేంద్ర, ఫ్యాక్టరీ



ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 12 మంది టాటా ఏస్ యజమానులపై బైండోవర్ కేసులు

**- లైసెన్సులు లేకుండా వ్యాపారం చేస్తే కఠినచర్యలు**

తల్లాడ, నవంబర్ 21, ప్రభాతవార్త

గ్రామాల్లో రైతు పండించిన పత్తిని టాటా ఏస్ యజమానులు అనుమతులు లేకుండా పత్తి కొనుగోళ్ళు చేసిన మోసం చేసిన సంఘటనలపై తల్లాడ ఎస్సై బి. కొండలరావు కన్నెర్రజేశారు. మండల పరిధిలోని బాలపేటకు చెందిన ఓ టాటా ఏస్ యజమాని ఎర్రుపాలెం మండలంలో రిమోట్ ద్వారా రైతు పండించిన పత్తి కొనుగోలు చేసి కాటాలో 40 కేజీలకు పైగా మోసం చేసిన సంఘటనపై జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల



మేరకు ఎర్రుపాలెం పోలీస్‌లకు పత్తి అప్పగించారు. మండలంలోని బాలపేట, అన్నారుగూడెం గ్రామాల్లో టాటా ఏస్‌ల యజమానులు ట్రేడర్స్ లైసెన్సులు లేకుండా రిమోట్ ద్వారా కాటాలు వేసి అక్కడ రైతులను దగా చేసి, టాటా ఏస్‌లలో తరలించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ గురువారం 12 టాటా ఏస్‌లను స్వాధీనం చేసుకుని వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహశీల్దార్ ఏ. వనజ ముందు బైండోవర్ చేశారు. సాధారణంగా ఎన్నికల సమయంలో బెల్టు షాప్‌లు నిర్వహించే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరుగుతుండగా,



దానికి భిన్నంగా రిమోట్ ద్వారా రైతులను మోసం చేస్తున్న నేపథ్యంలో ఎస్సై తీవ్రంగా పరిగణించి గ్రామాల్లో రైతులను మోసం చేయకుండా ఉండటం కోసం బైండోవర్ కేసులకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం సీసీఐ ద్వారా కొనుగోళ్ళు చేయడం కోసం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రైతులను పథకం ప్రకారం రిమోట్ ద్వారా కాటాల్లో మోసం చేయడం తీవ్ర నేరం అని అన్నారు. బైండోవర్ కేసులు త్వరలో మరింతమందిపై పెట్టి తహశీల్దార్ ముందు హాజరుపరచడం జరుగుతుందని, ఇప్పటికైనా రైతులను మోసం చేసే చర్యలకు దళారులు స్వస్తి పలకాలని, లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తామని ఎస్సై కొండలరావు హెచ్చరించారు.

# నేరాల నియంత్రణలో సిసి కెమేరాలు ఎంతో అవసరం



నేలకొండపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త):
నేరాల నియంత్రణలో సిసి కెమేరాలు ఏర్పాటు ఎంతో అవసరమని, ఇందు కోసం ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ వెల్లడించారు. గురువారం రాత్రి నేలకొండపల్లి పోలీసు స్టేషన్ ఆవరణ నందు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై పి.సంతోష్ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో సిసి కెమేరాల పాత్ర ఎంతో ప్రాధాన్యత కల్గి ఉంటుందని ఆయన చెప్పారు. దొంగతనాలు, యాక్సిడెంట్లు, మిస్సింగ్స్ కేసులు, ఇతర నేరాల పరిష్కారంలో సిసి కెమేరాల సాక్ష్యాలు పోలీసులకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. సిసి కెమేరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, వ్యాపార ప్రముఖులు కొత్తా రమేష్, మాటూరి సుబ్రమణ్యం, నంచర్ల దేవిప్రసాదు, మండల సిపిఎం నాయకుడు ఏటుకూరి రామారావు, బిజెపి జిల్లా నాయకుడు మన్నె కృష్ణారావు, మండల కాంగ్రెస్ నాయకుడు బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వివాహిత మహిళ ఆత్మహత్య

నేలకొండపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త:



ఆచార్లగూడెం గ్రామంలో వైష్ణవి (25) అనే వివాహిత మహిళ గురువారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు చెప్పారు. కుటుంబ కలహాల కారణంగానే సదరు వివాహిత ఈ ఘాతుకానికి పాల్పడినట్లు వారు చెప్పారు.

# మద్దులపల్లిలో కాంగ్రెస్ నాయకులు లింగయ్య మృతి



కామేపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి లింగయ్య (85) గురువారం మృతి చెందారు.ఆయన మృతి పట్ల అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నర్సయ్య, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గుగులోతు గబ్బూ నాయక్, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఖమ్మం కార్పోరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, టీడీపీ జిల్లా నాయకులు పుచ్చకాయల సత్యనారాయణ, పుచ్చకాయల రామకృష్ణ, వివిధ పార్టీల నాయకులు ఆవుల అశోక్, జాలే శ్రీనివాస్, గట్టికొప్పుల వీరారెడ్డి,గట్టికొప్పుల నారాయణరెడ్డి, అంబటి శ్రీనివాసరెడ్డి, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, మండల నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తీవ్ర సంతాపంను వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.లింగయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సామ మోహన్‌రెడ్డి,ఇమ్మడి రామనాథం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం లింగయ్య మృతదేహానికి కుటుంబీకులు,బంధువులు అంత్యక్రియలు నిర్వహించారు.

# రాజకీయాలకు అతీతంగా యాదవ కులస్తులు ఐక్యం కావాలి



నేలకొండపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త):
రాజకీయాలకు అతీతంగా యాదవ కులస్తులు అందరూ ఐక్యతను చాటి చెప్పాలని యాదవ సంఘం జిల్లా నాయకులు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములుయాదవ్, కార్తీక వనసమారాధన కమిటి గౌరవాధ్యక్షుడు మేకల మల్లిబాబుయాదవ్ పిలుపు నిచ్చారు. ఈనెల 24వ తేదీన అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం నందు జరుగునున్న యాదవ బంధుమిత్రుల కార్తీక వనసమారాధనను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం నేలకొండపల్లి నందు కరపత్రాలను వారు విడుదల చేసారు. యాదవులలో ఐక్యతలేని కారణం గానే అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నామని వారు చెప్పారు. దీని వలననే జిల్లాలో యాదవులకు చట్టసభలలో అవకాశం కల్పించలేక పోయారని వారు అన్నారు. కార్తీక వనసమారాధ మహోత్సవంకు యాదవ కులస్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల యాదవ సంఘం నాయకులు మన్నె కృష్ణారావుయాదవ్, గొలుసు రవియాదవ్, కూరాకుల నాగేశ్వరరావుయాదవ్, వల్లాల రాధాకృష్ణయాదవ్, మన్నె కోటేశ్వరరావుయాదవ్, మన్నె రాధాకృష్ణయాదవ్, మన్నె శ్రీనివాసరావుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్షేత్ర సందర్శన



నేలకొండపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త):
నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం లైఫ్‌సైన్స్ విద్యార్థులు గురువారం అప్పలనర్సింహపురం గ్రామం వద్ద గల నెమలిగుట్టను క్షేత్ర సర్యటనలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులు అటవీ క్షేత్రంలో ఉన్న వివిధ రకాల మొక్కలు, వన్యప్రాణులను నేరుగా పరిశీలించి వాటి పై పూర్తి అవగాహన, నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఈ క్షేత్ర సందర్శన ఎంతో ఉపయోగపడుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎస్.శ్యామ్ ప్రసాద్, జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.శ్రీనివాస్‌కుమార్, గ్రీన్‌వే ఎన్విరాన్మెంటల్ సొసైటీ ప్రసిడెంట్ డి.రవికుమార్, పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్21 :
మణుగూరు మండలం అన్నారం గ్రామంలో మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి రాహుల్‌రెడ్డి, ఏఈవో కొమరం లక్ష్మణరావులు సందర్శించి పరిశీలించారు. పంటలో పాటించవలసిన నీటి యాజమాన్య పద్ధతులు, ఎరువుల వాడకం, పంటరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు మేడా నాగేశ్వరరావు, కుర్రి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## మూడవ వంతు పూర్తయిన ఇంటింటి సర్వే..

కూసుమంచి, నవంబర్ 21 (ప్రభాతవార్త) :
కూసుమంచి మండలంలో నిర్వహిస్తున్న కుటుంబ ఇంటింటి సమగ్ర సర్వే మూడవ వంతు పూర్తయిందని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 17849 కుటుంబాలు సర్వే చేయడం జరిగిందని తెలిపారు. గురువారం 1307కుటుంబాలు సర్వే చేయడం జరిగిందని అన్నారు. మండలవ్యాప్తంగా 20836 కుటుంబాలు లక్ష్యం అన్నారు. నిర్దేశించిన కాలంలోనే సర్వే పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

# విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



నేలకొండపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త):
సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు పారద్రోలుతూ శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్యవెల్లడించారు. గురువారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు పోటీలను నిర్వహించారు. మండల స్థాయిలో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్టు పోటీలలో అన్ని గ్రామాలలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలయిన విద్యార్థులకు స్థానిక ఎంపిడివో యం.యర్రయ్య బహుమతులను అందచేసారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథి ఎంపిడివో యం.యర్రయ్య మాట్లాడుతూ పాఠశాలల స్థాయిలో విద్యార్థులకు సైన్స్ పట్ల ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తూ పోటీ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. నేడు సామాజిక అభివృద్ధికి మూఢనమ్మకాలు అవరోధంగా మారాయని, వాటిని తొలగించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎంపివో సిహెచ్.శివ, జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు చిట్ల భాస్కర్‌రెడ్డి, జిల్లా బాధ్యులు ఇనుముల వెంకటేశ్వర్లు, అప్పలనర్సింహపురం పిజిహెచ్ఎం కన్నెగంటి వెంకటయ్య, వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉన్నం



నేలకొండపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త):
బైరవునిపల్లి గ్రామం నందు జరుగుతున్న వివాహ మహోత్సవంకు గురువారం నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య హజరై నూతన వధూవరులు బాలబోయిన రవి, ఉమారాణి దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, అనగాని నర్సింహరావు, గొలుసు రవి, కనకబండి కనకరాజు, బొల్లం సత్యనారాయణ, పెద్దపాక

# తెలంగాణ రాష్ట్ర పోలీసుల ప్రతిష్ట పెంచాలి

**- విధి నిర్వహణలో సేవలలో వివక్షత చూపొద్దు**
**- సమాజం పట్ల విశ్వసనీయత ప్రజాసేవే పరమావధి**
**- ప్రతికూల పరిస్థితుల్లో బాధ్యతలు నిర్వహించాలి**
**- ప్రలోభాలకు గురి కాకుండా నిజాయితీయే కొలమానం**
**- తెలంగాణ రాష్ట్ర మల్టీ జోన్ ఐజీపి చంద్రశేఖర్‌రెడ్డి**







**క్రైమ్ ఖమ్మం నవంబర్ 21, ప్రభాతవార్త**

సమాజానికి అత్యున్నతమైన సేవలందించే అవకాశం ఉన్న వారు పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తిచేసుకున్న కానిస్టేబుళ్ళు తెలంగాణ రాష్ట్ర పోలీసుల ప్రతిష్ట పెంచాలని, రాష్ట్ర మల్టీజోన్ 1 ఐజీపి యస్. చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని సిటీ పోలీస్ కేంద్రంలో తొమ్మిదినెలలు శిక్షణ పూర్తిచేసుకున్న సివిల్, ఎఆర్ పోలీస్ కానిస్టేబుళ్ళ పాసింగ్ అవుట్ పేరేడ్ గురువారం జరిగింది. తొలుత ఖమ్మం జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్‌పి రోహిత్‌రాజ్, ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డిని స్వాగతించి సభా వేదిక మీదకు తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా కానిస్టేబుళ్ళ నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో వివక్షత చూపమని తమ సేవలతో దేశ ప్రతిష్ట పెంచుతామని వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఐజీపి మాట్లాడుతూ సమాజం పట్ల విశ్వసనీయత ప్రజాసేవే పరమావధిగా ప్రతిఒక్కరూ ప్రజల రక్షణ మన బాధ్యత స్ఫూర్తితో వారి హక్కులకు ఆత్మగౌరవానికి భంగం కలగకుండా మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ప్రధానంగా పోలీసు ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నిత్యం పని ఒత్తిడి ప్రతికూల పరిస్థితుల్లో బాధ్యతలు నిర్వహిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి వ్యాయామం ముఖ్యమని అవినీతి ఆరోపణలు లేకుండా ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరిస్తారన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారందరూ నేటినుండి బాధ్యతులు చేపట్టి ప్రజాసేవకు అంకితం కావల్సిన ఆవశ్యకతను వివరిస్తూ తొమ్మిది నెలలు బేసిక్ ఇండక్షన్ శిక్షణ పూర్తిచేసుకున్న 263 మంది వారి విధులను విధి విధానాలను ఐజీపి ప్రస్తావించారు. పట్టుదలతో కానిస్టేబుళ్ళు అంకితభావంతో సేవలందిస్తూ వృత్తి పరమైన జీవితంలో ఉన్నతస్థాయికిచేరుకోవాలని ఆకాంక్షించారు. నేరాల నియంత్రణ కొత్త టెక్నాలజీ వినియోగంలో రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు ఉందని ఇలాంటి తరుణంలో కొత్త చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. పోలీస్ పరిపాలనా డాక్యుమెంటేషన్, వ్యక్తిత్వం వికాసం, లా అండ్ ఆర్డర్, అంతర్గత భద్రతా, క్రిమినల్ చట్టాలపై దృష్టి పెట్టాలన్నారు. నేర విచారణ, ఫోరెన్సిక్ సైన్స్, అవుట్‌డోర్స్, ఫిజికల్ ట్రైయినింగ్, స్క్వాడ్ డ్రిల్, ఆర్మీ డ్రిల్, లాఠీ డ్రిల్, టియర్ గ్యాస్, మాబ్ ఆపరేషన్లు, వెపన్ ట్రైయినింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, ట్రాఫిక్ డ్రిల్, పస్ట్‌ఎయిడ్ డ్రిల్, ఇండోర్ అవుట్‌డోర్ అన్ని అంశాలను క్రమపద్దతిలో నేర్చుకొని శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకున్న వారందరినీ అభినందించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 21న ప్రారంభించిన 8వ బ్యాచ్‌లో రాచకొండకు చెందిన ఎఆర్ కానిస్టేబుళ్లు 92మంది రామగుండం,వికారాబాద్‌కు చెందిన సివిల్ కానిస్టేబుళ్ళు 171మంది విధుల్లో చేరడానికి సిద్దమై శిక్షణలో ప్రతిభ కనబరచిన అభ్యర్థులకు జ్ఞాపికలు అందచేశారు. అనంతరం రాచకొండకు చెందిన ఎఆర్ కానిస్టేబుళ్ళు పి.రఘు, కె.కిశోర్ రామగుండంకు చెందిన సివిల్ కానిస్టేబుళ్ళు జి.ప్రశాంత్, యం.నవీన్‌కుమార్, డి.ప్రదీప్, బెస్ట్ ఆల్‌రౌండర్ కె.హరిష్ లకు ఐజీపి చంద్రశేఖర్‌రెడ్డి జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్‌కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు, ఎఆర్ అడిషనల్ డీసీపీలు కుమారస్వామి, విజయబాబు, కమీషనరేట్ పరిధిలోని ఏసీపీ లు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, రఘు, రెహమాన్, రవి, శ్రీనివాసులు, సాంబరాజు, నర్సయ్యు, సుశీల్‌సింగ్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, డాక్టర్ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం






**రేవంత్‌కు పాలన చేతగాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుండు**
**కేసీఆర్ మహావృక్షం, అనితర సాధ్యం అనుకున్న తెలంగాణను సాధించి పెట్టారు**
**ఎంపీ రవిచంద్ర**

**ఖమ్మం నవంబర్ 21, ప్రభాత వార్త:**

ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి 10ఏండ్ల పాటు గొప్పగా అభివృద్ధి చేసిన మహావృక్షం వంటి కేసీఆర్ గారిని ఉద్దేశించి ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో రైతులపై ప్రభుత్వ దమననీతిని, దౌర్జన్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఖమ్మంలో గురువారం సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించింది. పెవిలియన్ గ్రౌండ్స్ నుంచి ప్రారంభమైన నిరసన ప్రదర్శనలో బీఆర్ఎస్ శ్రేణులు, గిరిజన మహిళలు నల్లకండువాలు, బ్యాడ్జీలు ధరించి, కాగడాలు చేబూని మయూరి సెంటర్, పాత బస్టాండ్, వైరా రోడ్డు మీదుగా జెడ్పీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగారు. ఈ ర్యాలీలో ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితర ప్రముఖులతో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, పరిశ్రమల మంత్రి కేటీఆర్ రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల, దాని పరిసరాలలో 14వేల ఎకరాలు సేకరించి అంతర్జాతీయ స్థాయిలో ఫార్మా సిటీని నెలకొల్పే సమయంలో ఎన్నికలు రావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రేవంత్ దానిని పక్కనపెట్టి తన నియోజకవర్గం కొడంగల్ లో ఫార్మా కంపెనీలు పెట్టేందుకు గిరిజన, దళిత, బీసీ రైతులకు ఏ మాత్రం ఇష్టం లేకున్నా భూముల్ని బలవంతంగా లాక్కుంటున్నారని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తంచేశారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులపై పోలీసుల చేత దాడులు చేయించడాన్ని, దమనకాండకు పాల్పడాన్ని జాతీయ మానవ హక్కుల, ఎస్సీ, ఎస్టీ, మహిళా కమిషన్స్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన వివరించారు. రేవంత్ రెడ్డిపై కొడంగల్ నుంచే తిరుగుబాటు మొదలైందని, రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. లగచర్ల రైతులపై బనాయించిన కేసుల్ని వెంటనే ఎత్తేయాలని, జైళ్లలో ఉన్న వాళ్లను విడుదల చేయాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు ఆర్జేసీ కృష్ణ, కూరాకుల నాగభూషణం, రాకేష్ రెడ్డి, పగడాల నాగరాజు, బచ్చు విజయ్ కుమార్, శీలంశెట్టి వీరభద్రం, బొమ్మెర రాంమూర్తి, తోట వీరభద్రం, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ పొడుగుతా గులాబీ కండువా లు ధరించిన, జెండాలు చేతబట్టిన బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# 24న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్ ఏచూరి ప్రాంగణంలో నిర్వహణ**
**ముఖ్య వక్తలుగా ప్రొఫెసర్ నాగేశ్వర్, వి. కృష్ణయ్య**

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 21, ప్రభాతవార్త**

ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఎస్ ఆర్ గార్డెన్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో ఈనెల 24 న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ సమ్మేళనానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు వెయ్యి నుంచి 15 వందల మంది వరకు హాజరుకానున్నారు. దీనికి ముఖ్య వక్తలుగా ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్యదర్శి వి. కృష్ణయ్య హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. సమావేశ లో ప్రముఖ ఉపన్యాసకులు ప్రొఫెసర్ నాగేశ్వర్, మరో వక్త వి. కృష్ణయ్య, ఢిల్లీ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రెసిడెంట్ ఐసీ ఘోష్ ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల కళా సాంస్కృతిక ప్రదర్శనలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. ఈ సమ్మేళనం నిర్వహించే ఎస్ ఆర్ గార్డెన్ ప్రాంగణానికి ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి, మీటింగ్ హాల్ కు ఉమ్మడి జిల్లాలో సంఘం బలోపేతానికి కృషి చేసిన మాటూరి రామచంద్రరావు పేర్లను ఖరారు చేసారు . ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు 22 మందితో సన్నాహక కమిటీని ఏర్పాటు చేశారు .నాటి ఉద్యమ స్ఫూర్తిని మననం చేసుకుంటూ... సమాజ, దేశ ప్రయోజనాల కోసం నేడు ఏమి చేయగలమనే దిశగా సాగే ...ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులకు నిర్వాహకులు పిలుపునిచ్చారు. కనివిని ఎరగని రీతిలో, గతంలో ఎన్నడు లేనంత ఉత్సాహంతో పూర్వ విద్యార్థులు ఈ సభ కార్యక్రమాలకు తరలి రానున్నారు.

# రైతులు వరి పంట కోతల తర్వాత అవశేషాలను కాల్చవద్దు

## మిరపలో కాయ కుళ్లు నివారణకు చర్యలు చేపట్టండి

## ఆయిల్ ఫామ్ సాగు పట్ల రైతులు దృష్టి సారించాలి

## జిల్లా వ్యవసాయాధికారి డి.పుల్లయ్య







*కామేపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గోవింద్రాల రెవిన్యూ పరిధిలో వరి,మిరప పంటలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య గురువారం పరిశీ లించారు.ఈ సందర్భంగా రైతులకు క్షేత్రస్థాయిలో పలు సలహాలు, సూచనలు చేశారు.మిరప పంటలో వస్తున్న కాయ కుళ్లు నివారణకు వరి కోతల అనంతరం పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియ దున్నటం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.వరి కోసిన తర్వాత రైతులు వరి కొయ్య కాళ్ళను కాల్చవద్దని కోరారు.కాల్చడంవలన పంటకు బస్తాల కొద్ది రసాయనిక ఎరువులు కుమ్మరించిన దిగుబడులు రావని తెలిపారు.

నేల ఆరోగ్యమే ప్రధానం... ఏ పంటకైన నేల ఆరోగ్యం ప్రధానం.పశువులు, కోళ్ళు, గొర్రెల ఎరువులు వేసి పంట అవశేషాలను కలియ దున్నడం పచ్చిరొట్ట ఎరువుల వలన భూమిలో సేంద్రియ కర్బనం ఏర్పడుతుంది.సూక్ష్మజీవులు నేల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తాయి.భూమిలో సహజ సిద్దంగా ఉండే నత్రజని, భాస్వరం, పొటాస్ వంటి పోషకాలను ఎప్పటికప్పుడు మొక్కలకు అందిస్తూ పోషకాల విడుదలకు సూక్ష్మజీవులు సహకరిస్తాయి.

వాతావరణం కలుషితం... రైతులు మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వేస్తూ కొయ్య కాళ్ళను కాల్చేస్తుండడంతో భూమిలోని సూక్ష్మజీవులు చనిపోతున్నాయి.అవశేషాలను తగలబెట్టేటప్పుడు వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ కార్బన్ మోనాకన్సైడ్గా మారుతుంది.దీనివల్ల విపరీతమైన పొగ వెలువడి వాతావరణం కలుషితమవుతుంది.మనుషులకు శ్వాసకోస వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున రైతులందరూ పంట అవశేషాలను కాల్చివేయకుండా భూమిలోనికి కలియ దున్నుకోవాలని వ్యవసాయ శాఖ ద్వారా తెలిపారు.

- మిరపలో ఆశిస్తున్న కొమ్మ కుళ్ళు తెగులు యాజమాన్యం....

ప్రస్తుతం మిరప పూత, పిందే దశలో ఉంది.ఈ దశలో ఉన్న మిరపలో ప్రస్తుతం మారుతున్న వాతావరణ మార్పుల దృష్ట్యా మిరప పంటలో కొమ్మ కుళ్ళు తెగులు ఆశించినట్లు గమనించారు.ఈ తెగులును తొలిదశలో గుర్తించి సకాలంలో సస్యరక్షణ చర్యలు,తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వివరించారు.

- కొమ్మ కుళ్ళు తెగులు ముఖ్య గుర్తింపు లక్షణాలు....

మొదట గోధుమ రంగు నీటటి మచ్చలు కొమ్మల భాగాల మీద ఏర్పడి కొమ్మలు, కాండం భాగాలు కుళ్ళి వడలి ఎండిపోతాయి.కుళ్ళిన కొమ్మల భాగాల మీద శిలీంధ్ర భీజాలు కనిపిస్తాయి.

- అనుకూల వాతావరణ పరిస్దితులు....

చిరుజల్లులు, మంచు వాతావరణం అనుకూలంగా ఉంటుంది.

- నివవారణ చర్యలు...

నివారణకు గాను కాపర్ ఆక్సీకోస్లరైడ్ 30గ్రా.+ప్లైప్టోసైక్లిన్ 1గ్రా. 10లీటర్ల నీటికి లేదా పైరాక్లో స్ట్రోబిన్+మెటిరామ్ 3గ్రా. లేదా క్రిసాక్సిమ్ మిథైల్ 44.3శాతం ఎస్సి 1మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, ఆయిల్ పామ్ సాగు పట్ల రైతులు దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి బి.తారాదేవి, వ్యవ సాయ విస్తరణాధికారి జి.ఉష, రైతులు హట్కర్ రాంబాబు, రాంబాబు, బానోత్ రవి, హట్కార్ సక్రాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన సేవలు అందించాలి




*గుండాల, ప్రభాతవార్త:*

ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్. పి ఓ డబ్ల్యు తెలంగాణ మాజీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పి ఓ డబ్ల్యు, పి వై ఎల్ సంఘాల ఆధ్వర్యంలో గురువారం గుండాల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రుని బలోపేతం చేయాలని, ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రుల దోపిడిని అరికట్టాలని డిమాండ్లతో కూడిన పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మోలిక సదుపాయాలు, అందుతున్న వైద్యంపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ అజయ్, తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ, పి ఓ డబ్ల్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు యదలపల్లి సావిత్రి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రి లలో సరిపోను మందులు సరఫరా చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ హాస్పటల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని అనవసరమైన ఆపరేషన్లు, అనవసరమైన టెస్టులను ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టామని వారన్నారు. ప్రజా ఆరోగ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన పాలకులు పెద ,మధ్యతరగతి ప్రజలు వైద్యం అందక ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడం లో ఘోరంగా విఫలం అవుతున్నారని విమర్శించారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం ఇల్లందు డివిజన్ కార్యదర్శి సనప కుమార్, గుండాల మండల అధ్యక్ష, కార్యదర్శులు వూకే శ్రావణ్, పూనెం మంగయ్య. పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు కోరం ముత్తక్క ,డివిజన్ నాయకురాలు బి వెంకటక్క, పివైఎల్ మండల నాయకులు ధారావత్ మోహన్, పూనెం కృష్ణ, గట్టి సురేష్, కొమరం సమ్మయ్య, కల్తీ సుదర్శన్, వజ్జ ధర్మరాజు, తారావత్ సురేష్,నునావత్ శంకర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతం పై దృష్టి



*మధిర నవంబర్ 21 ప్రభాతవార్త*

బూతు స్థాయిలో నుండి పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకెళుతున్నామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ చౌదరి అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యదర్శి ,ఖమ్మం జిల్లా పార్టీ ఎలక్షన్ కమిటీ అధికారి ఫోనుగంటి పాపరావుతో కలిసి మధిరలో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆయన నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలతో సమావేశం అయ్యారు. నియోజకవర్గం లో సభ్యత్వం నమోదు అన్ని మండలంలో వేగవంతం గా పూర్తి చేస్తున్న నాయకులు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. అదేవిదంగా తెలంగాణ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలో తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రతి నియోజకవర్గం లో బైక్ ర్యాలీ లు సభలు ఏర్పాటు చేసి ప్రజా సమస్యలపై ప్రతి కార్యకర్త పోరాడాలని అన్నారు. ప్రతి బూత్ లలో కమిటీలు వేగవంతం చేసి పార్టీ బలోపేతనికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమం లోమధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, రాష్ట్ర నాయకులు,మధిర నియోజకవర్గం సభ్యత్వం కన్వీనర్ కళ్లెం విజయరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వి రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్,జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు,జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, పట్టణం అధ్యక్షులు పాపట్ల రమేష్,ఎర్రుపాలెం మండల అధ్యక్షులు నూతక్కి నరసింహరవు, చింతకాని అధ్యక్షులు కొండా గోపి,జిల్లా [illegible] మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, జిల్లా మన్ కే బాత్ కన్వీనర్ మర్శకట్ల స్వర్ణకర్, [illegible] మోర్చా రవీంద్ర[illegible] మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్,జిల్లా నాయకులు రాఘవ,తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏఎస్సై సత్యనారాయణకు సన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఆరు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై సత్యనారాయణ బదిలీ అయ్యారు. భద్రాచలం ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు బదిలీపై వెళ్తున్న ఏఎస్సై దాసరి సత్యనారాయణను దుమ్ముగూడెం సీఐ అశోక్‌బాబు, ఎస్సై గణేష్‌లు సిబ్బంది శాలువాతో గురువారం సన్మానించారు. దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఆరు సంవత్సరాలుగా హెడ్‌కానిస్టేబుల్, ఏఎస్సైగా సేవలు అందించిన సత్యనారాయణను వారు అభినందించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

## పెట్రోల్‌బంకును తనిఖీ నిర్వహించిన దుమ్ముగూడెం తహసిల్దార్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం శివారు కన్నాపురం గ్రామంలో ఉన్న జియో పెట్రోల్‌బంకును దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ గురువారం తనిఖీలు నిర్వహించారు. గత కొన్ని రోజుల క్రితం నూతనంగా ప్రారంభమైన పెట్రోల్‌బంకును ఆయన సందర్శించి తనిఖీ చేశారు. వినియోగదారులకు కల్పించే సౌకర్యాల కల్పనపై తహసిల్దార్ పరిశీలించారు. అక్కడ పెట్రోల్‌బంకు వద్ద ఉన్న సౌకర్యాల పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను అందించాలని, ఈ సందర్భంగా పెట్రోల్‌బంకు యజమానిని ఆయన ఆదేశించారు.

## అనారోగ్యబాధితుడికి ఆర్థిక సహాయం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలోని ఏఎస్ఆర్ కాలనీకు చెందిన అల్లం నాగేశ్వరరావు అనే వ్యక్తి క్యాన్సర్ బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న భద్రాద్రి మహిళా మండలి సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ... మానవత్వం కలిగిన దాతలు నాగేశ్వరరావుకు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ, జీ.అపర్ణ, శిల్పా, మల్లిక, శారద, ధనలక్ష్మి, కళ్యాణి, కుమారి పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుదాం

గార్ల, నవంబర్21 ప్రభాతవార్త:

ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడుస్తు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కార్మిక జెఏసి ఎస్‌కెఎం నాయకులు జడ సత్యనారాయణ, కందునూరి శ్రీనివాస్, పానుగంటి రాధాకృష్ణ, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, సక్రు, జంపాల వెంకన్న అన్నారు. గురువారం స్తానిక సిపిఎం మండల పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు రైతుల కార్మికుల, ప్రజల జీవనోపాధిపై దెబ్బతీసే మోది పరిపాలన విధానాలు, ప్రవేటీకరణలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈనెల23న మండల కేంద్రంలో, 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు అలవాల సత్యవతి, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కందునూరి ఈశ్వరలింగం, అజ్మీర వెంకన్న, పోతుల నరసింహరావు, కిరణ్, తదితరులున్నారు.

# సిపి(ఐ)ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శిగా గడ్డం స్వామి

### 23 మందితో నూతన పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




భద్రాచలం పట్టణ కార్యదర్శిగా గడ్డం స్వామి తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని గుప్త ఫంక్షన్ హాల్‌లో సీతారాం ఏచూరి నగర్ కుంజా కృష్ణకుమారి ప్రాంగణంలో గురువారం జరిగింది. మహాసభలో ముఖ్యఘట్టమైన కమిటీ ఎన్నిక ప్రక్రియలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్ సమక్షంలో సిపి(ఐ)ఎం భద్రాచలం పట్టణ 8వ మహాసభ లో 23 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. నూతనంగా ఎన్నికైన కార్యదర్శి వర్గం లో ఎంబీ నర్సారెడ్డి, సున్నం గంగ, బండారు శరత్‌బాబు, ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారిల్లి సంతోష్ కుమార్, డి.సీతాలక్ష్మిలు నూతన కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

**-పలుతీర్మానాలకు ఆమోదం పలికిన 8వ మహాసభ :** మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలను సాధించిన విజయాలతో పాటు ఎదుర్కొన్న ఒడిదుడుకులను సుదీర్ఘంగా చర్చించిన మహాసభ భవిష్యత్తు భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం పలు తీర్మానాలను ఆమోదించింది. అందులో ప్రధానంగా పట్టణాన్ని ముంపునుండి కాపాడేందుకు కరకట్ట పునఃనిర్మాణం చేపట్టాలని, పట్టణ అభివృద్ధి కోసం ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలని, రామాలయ అభివృద్ధిలో నిర్వాసితులు అవుతున్న వ్యాపారులందరికీ పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించి నష్టపరిహారం అందించాలని, పట్టణ వ్యాప్తంగా ఉన్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధిని కేటాయించాలని ఈ మహాసభ తీర్మానించింది. వీటితోపాటు ప్రధానంగా భద్రాచలాని ఒకే పంచాయతీగా ఉంచి వెంటనే ఎన్నికలు జరపాలని, మహాసభలో ఆమోదం పలికిన తీర్మానాల అమలు కోసం పార్టీ నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలను నిర్వహించాలని మహాసభకు హాజరైన ప్రధాన నాయకత్వం కమిటీకి స్పష్టం చేసింది.

## దళిత,గిరిజనుల భూములు లాక్కున్న బిఆర్ఎస్

### -సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి

కురవి,నవంబర్21,ప్రభాతవార్త:




గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో దళిత, గిరిజనుల భూము లను లాక్కొని ఇప్పుడు వారిపై కపటప్రేమ చూపిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. గురువారం మండలకేంద్రంలో తురక రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులను, గిరిజనులను రోడ్డున పడేసిన చరిత్ర బిఆర్ఎస్‌ది అని ఆరోపించారు. వారు చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడం కోసం ఇప్పుడు ధర్నాలకు దిగుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాటలు తెలంగాణ ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. అదేవిధంగా దేశంలో 100సంవత్సరాలు నిండబోతున్న ఏకైక పార్టీ సిపిఐ అని పార్టీ శతజయంతి వేడుకలను పెద్దఎత్తున నిర్వహించాలన్నారు. అనంతరం 2025పార్టీ సభ్యత్వాన్ని పార్టీ శ్రేణులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లు సుధాకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, కరణం రాజన్న, బాలకృష్ణ, వెంకన్న, రామ్మూర్తి, రవి, నాగేశ్వర్‌రావు, పాపయ్య, వీరన్న, శ్రీనివాస్, అచ్చమ్మ, రజిత, ఎల్లమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

ప్రభాతవార్త, రేగొండ :

మండలంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ముదిరాజ్ కులస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో జరిగిన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ హాజరై జెండా ఆవిష్కరించారు. ముదిరాజ్ కుల పెద్దలకు సన్మానం చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షులు ఏదుల శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల విజేందర్, కోశాధికారి గుండ్ల శంకర్, మాజీ ఎంపిటిసి లు సాదు సారంగపాణి, గంట గోపాల్, కుల పెద్ద మనుషులు పరిష శ్రీను, పిట్టల గోవర్ధన్, గంగాధరి సంతోష్, సంఘం సభ్యులు పర్ష సురేష్, తీగల సారంగం, కుక్కల విష్ణు, కుక్కల తిరుపతి, ఈర్ల కుమార్, ఈర్ల అనిల్, పిట్టల రవి, ఏదుల భద్రయ్య, గంట కిషోర్, గంట ధర్మేందర్, పిట్టల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## పరుగు పందెం పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 21



మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి క్రీడా పోటీలను స్థానిక మేకల అభినవ స్టేడియం నందు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సువాస్ సెల్వాయి జీవితం వికలాంగులకు ఆదర్శ మని అతడు టోక్యోలో జరిగిన పారా ఒలంపిక్స్ లో రెండుసార్లు మెడల్ సాధించి దేశానికి వన్నె తెచ్చారని కలెక్టర్ అన్నారు అంగవైకల్యం అనేది ఎవరికి అడ్డు కాదని ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి వైకల్యం అడ్డు రాదని ఆమె అన్నారు ఈరోజు రేపు జూనియర్ మరియు సీనియర్ దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను ఈ నెల 25 నవంబర్ నుండి జరిగే రాష్ట్రస్థాయిలో దివ్యాంగుల ఆటల పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు జిల్లా స్థాయిలో జూనియర్ మరియు సీనియర్ దివ్యాంగులకు క్యారం చెస్ షాట్ పుట్ వీల్ చైర్ పరుగు పందెం పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కలెక్టర్ స్వయంగా చెస్ గేమ్ లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో ఉత్సాహాన్ని నింపడం జరిగింది దివ్యాంగుల పరుగు పందెం పోటీలను జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించడం జరిగింది దివ్యాంగ క్రీడా పోటీలలో సోదర సోదరీమణులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని ఇందులో దివ్యాంగులు ప్రభుత్వ శాఖలు మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు భాగస్వామ్యంతో నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కె.వి.కృష్ణవేణి జిల్లా యువజన క్రీడ అధికారి విష్ణుమూర్తి స్కూల్ గేమ్ ఫెడరేషన్ విమల సిడిపిఓలు నిర్మల, లావణ్య కుమారి,హరిత ఫిజికల్ డైరెక్టర్స్ సఖీ స్టాఫ్ సునీత, నాగమణి,।దిశిలీ సిబ్బంది గణేష్ కార్యాలయ సిబ్బంది వెంకట్ రెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.

